

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 12 జూలై 2025 పేజీలు : 04


# ప్రజల సమస్యలు తీర్చడానికే ఇంటింటికి పర్యటన

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం



ప్రజలతో సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 11 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలుసుకొని వారుఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. శుక్రవారం కళ్యాణ దుర్గం రూరల్ మండలం ఎర్రంపల్లి, నారాయణపురం గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందిన తీరు, గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజలు నేరుగా కలుసుకొని ఆరాతీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మంగళ హారతులు ఇచ్చిగజమాలలతో సత్కరించి తెలుగుదేశంపార్టీ పాలనలో తాముఎంతోసౌకర్యంగా ఉన్నామని ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమిప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేయిస్తామని, కాలనీలో సీసీ రోడ్లులేనిచోట త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజిలు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడంచూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తలారి రంగయ్య పై మండిపడిన ఎమ్మెల్యే :**

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామాల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శలపై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. తనపై గాని తన సంస్థపై ఎలాంటి ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే మీ ఇంటికి వచ్చి ప్రశ్నించేందుకు కూడా వెనుకాడైతే లేదని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారిన మాటలు విని అనుచిత వ్యాఖ్యలతో విమర్శలు చేస్తే తగని రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. తలారి రంగయ్య ఐదేళ్ల పార్లమెంటు సభ్యుడుగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆశించిన అభివృద్ధి చేయలేకపోయారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి తాము ప్రజలమండలను అందుకుంటుంటే ఓర్వలేక వ్యక్తిగత విమర్శలకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు

ఇది ప్రతి టిడిపి కార్యకర్త గుర్తు పెట్టుకోవాలి.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**పుట్టపర్తి టౌన్, జులై 11, (ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి సింగల్ విండో అధ్యక్షులుగా కొండూరు విజయ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. అంతకుముందు పెడపల్లికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డప్పు వాయిద్యాలు మధ్య ఉరేగింపుగా పెడపల్లి సర్కిల్ నుంచి సహకార సొసైటీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ ,ట కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పార్టీకి ఎంతో నిబద్ధత క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా విజయకుమార్ ప్రజలకు ,పార్టీకి మంచిగా సేవలు అందించారని కొనియాడారు. అలాగే మిగతా 2 లో..

# ఆర్థిక నిర్వహణ కష్టమైనా... మా బాధ్యతగా భావిస్తాం

- ఏడాదిలో సంక్షేమం డబుల్... అభివృద్ధి పదింతలు.
- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం, కాలువ పనులను పరిశీలిస్తున్న దృశ్యం



**కనేకల్ జూలై 11 ప్రభాతవార్త** నిధుల సమీకరణ ఎంత కష్టమైన ప్రజాసేవ మా బాధ్యతగా భావిస్తామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లు మండలం ఎర్రగుంట గ్రామంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలసి ప్రారంభించారు. అనంతరం సభానుద్దేశించి ఆయన మాట్లాడుతూ... వైకాపా పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆవేదన వ్యక్త పరిచారు. అప్పుల కూపంలోకి నెట్టివేసి బయట ఎక్కడ అప్పు పుట్టకుండా చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి ఎదురుకానన్ని ఆర్థిక సమస్యలు మన రాష్ట్రాల్లో వైకాపా పాలకులు సృష్టించారని ధ్వజమెత్తారు. నిత్యం అప్పుల కోసం రాత్రింబవళ్లు ఎంతో శ్రమించాల్సి వస్తుందన్నారు. ప్రతి నెల ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయడం పెద్ద సవాలుగా మారిందన్నారు. గ్రామాల్లో మహిళలు ఎలాగైతే ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుంటారో అదేవిధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు సమకూర్చడం కూడా సమస్యగా ఉంటుందన్నారు. వైకాపా దివాలా తీయించిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చతురత, అనుభవంతో రాష్ట్రం ప్రగతి బాట పట్టిందన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. పెద్దపెద్ద కంపెనీ ద్వారా పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటారని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా, ప్రజా సంక్షేమం కోసం బాధ్యతగా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పక్కగా ఒక్కోహామీని నెరవేర్చుతున్నామన్నారు. సంక్షేమం డబుల్ చేయగా, అభివృద్ధి పదింతలు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలిసారి జిల్లాకు వచ్చినప్పుడు జిల్లా అభివృద్ధికి మొదట కూలీగా పనిచేస్తానని హామీ ఇచ్చామన్నారు. తనకు ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని జిల్లా రుణం తీర్చుకోవటానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ముఖ్యంగా తన పూర్వీకుల రాజకీయ నేపథ్యం రాయదుర్గం నియోజకవర్గంతో ముడిపడిందన్నారు. అందువల్లే ఉరవకొండతో పాటు రాయదుర్గంతో గట్టి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మంత్రి పయ్యావులతో మొదటి నుండి సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయనీ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ప్రతి క్షణం ప్రజాహితమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీస్సులతో ఎంపికైన ప్రభుత్వం పేదరికాన్ని దూరం చేయటానికి ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఐదేళ్ల వైకాపా దుష్టపాలన హెచ్ ఎల్ సి వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయాలకేశవుల సహకారంతో హెచ్ ఎల్ సి అత్యవసర పనులకు అనుమతులు లభించాయన్నారు. వారందరి చలవవల్లే గండ్లు, పైపింగ్లు పడే పరిస్థితి నుంచి బయట పడగలుగుతున్నామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్‌తో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో సకాలంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రితో పాటు పయ్యావుల అనేక నిద్రలేని రాత్రులు గడుపుతుం టారన్నారు. నిధుల సమీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద కష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ జిల్లాను ఏదో విధంగా అభివృద్ధి పరచాలనే దృఢ లక్ష్యంతో మంత్రి నిధులు సమకూర్చగలుగుతున్నారన్నారు. ఇంత గడ్డు పరిస్థితుల్లో కూడా రూ.3800 కోట్ల తో హంద్రీనీవా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వైకాపా పాలనలో ఆగిపోయిన జీడిపల్లి భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ పనులు పునః ప్రారంభించామన్నారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువలకు నీధులు సమకూర్చి సకాలంలో పూర్తి చేయడానికి మంత్రి తోడ్పాటు అందించాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న దశలో రాయదుర్గాన్ని కూడా ప్రతిపాదన చేయించూకొమ్మని ముందే అప్రమత్తం చేశారన్నారు. నేమకల్లు రిజర్వాయర్ తో పాటు హెచ్.ఎల్.సి ఆధునికరణ పనులను పూర్తి చేసుకోవడానికి మంత్రి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లో కొనసాగినంత కాలం తమ ఇరువురి మధ్య ఇదే విధమైన ప్రేమ, అభిమానాలు కొనసాగాలని, దాంతో ప్రజలకు ఏదో విధంగా మేలు జరగాలని ఆకాంక్షించారు.

# ఊరిస్తున్న మేఘాలు కరుణించని వరుణ దేవుడు

- నేలరాలని చినుకుఎండిపోతున్న పంటలు
- దిగాలు పడుతున్న రైతన్నలు




**తాడిమర్రి, జూలై 11 (ప్రభాతవార్త)** మండల పరిధిలోని 30 గ్రామాలలో మే నెలలో కురిసిన వర్షానికి రైతులలో ఆశలు చిగురించి పంటల సాగుకోసం భూములను అదును చేసి పెట్టుకున్నారు. కానీ ఆ ఆశలన్నీ జూన్ నెల వచ్చే సరికి నిరాశలయ్యాయి. జులై నెల పదో తారీకు వచ్చినా వరుణదేవుడు ముఖం చాటేసాడు చినుకు నేల రాలకపోవడంతో రైతన్నలు నిరాశ నిస్పృహల్లో ఉన్నారు.పంటకు సిద్ధం చేసుకున్న భూములు మళ్లీ బీడు భూములుగా కనిపిస్తున్నాయి. వర్షం కోసం ఆకాశం వైపుచూస్తూ దిగాలు చెందుతున్నారు. కానీ వరుణదేవుడు కరుణించలేదు. వర్షం వస్తే భూమిలో విత్తనాలు మిగతా 2 లో..




### వరుణ దేవుడే దిక్కు

నాకు ఐదు ఎకరాల పొలం ఉంది మే నెలలో కురిసిన వర్షానికి వేరుశనగ విత్తుకున్నాను. బోరుబావి ఆధారంగా పంట పండించుకోవచ్చని ఆశించాను. కానీ వర్షం రాక పోవడంతో బోర్ లో వస్తున్న కొద్దిపాటి నీరు కూడా రావడం లేదు ఇప్పుడు పంట ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. నాలుగైదు రోజుల్లో వర్షం రాకపోతే పంట పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.

**సిద్దే రవిచంద్ర రెడ్డి**
**మోదుగులకుంట (గ్రామం)**
**తాడిమర్రి మండలం**





### వర్షాలు లేక చీని చెట్లు నిట్ట నిలువునా ఎండిపోతున్నాయి

రైతు నాగార్జున చిల్ల కొండయ్య పల్లి (గ్రామం) తాడిమర్రి మండలం

మా అన్నదమ్ములు అందరికీ కలిసి గ్రామంలో15 ,ఎకరాల భూమి ఉంది,అందులో 2600 చీని చెట్లు ఉన్నాయి. వర్షం లేక చీని చెట్లు ఎండిపోతున్నాయి చెట్లను బ్రతికించుకోవ డానికి పది బోర్లు వేసినా కూడా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికే 800 చెట్లు ఎండిపోయినాయి. ఉన్న చెట్లను బ్రతికించుకోవడానికి అప్పులు చేసి ట్యాంకర్ ద్వారా నీళ్ల తోలుకుంటున్నాము.మాకు ప్రభుత్వం పక్కనే ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామానికి నీటి సౌకర్యం కల్పించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



మోదుగులకుంట గ్రామంలో ఎండిపోతున్న వేరుశనగ పంట

### వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నాం

**మారక శంకర్ రెడ్డి మోదుగులకుంట (గ్రామం ) తాడిమర్రి మండలం..**



గత 45 రోజుల క్రితం 6 క్వింటాలు విత్తనాలు విత్తుకోవడానికి భూమిని అదునుచేసుకొని విత్తనాలు సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురుచూస్తున్నాము. కానీ వరుణ దేవుడు కరుణించడం లేదు. మేఘాల ఊరిస్తున్నాయి కాని చినుకు రాలడం లేదు. వారం రోజుల్లో వర్షం రాకపోతే అదును దాటిపోయి విత్తనాలు తెగ నమ్ముకోవాల్సి వస్తుంది. వర్షం రాక విత్తనాలు వేయకపోతే చేసిన అప్పులు ఎలా తీర్చాలని భయమేస్తుంది.

# ప్రజా సేవలో సంవత్సరం పాలన పూర్తి..!

- ప్రతి సమస్యను వింటూ...ప్రజల మధ్య సాగిన మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర ..
- వైసీపీ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా మారిన మంత్రి ప్రజాహిత పాలన పరిటాల శ్రీరామ్.. ..
- పదవులకోసం కాదు, ప్రజల సేవకోసం కూటమి పాదయాత్ర. చిలకం మధుసూదన్ రెడ్డి





**ధర్మవరం రూరల్ జూలై 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, తన పాలనకు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ధర్మవరం పట్టణంలో ప్రజల మధ్య పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కస్వామి నగర్లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థించిన మంత్రి, 7వ వార్డు తిక్కస్వామినగర్ నుంచి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో ముక్త అతిథులుగా టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఇతర ఎన్డీఏ కూటమి నేతలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కూటమిగా ప్రభుత్వాన్ని నడుపుతూ, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్న నేతల ఐక్యత ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. 6 వార్డుల్లోని ప్రజల గడప గడపకూ వెళ్లిన మంత్రి సత్య కుమార్ యాదవ్ - శివనగర్, సంజయ్ నగర్, గాంధీనగర్, ఇందిరానగర్, పిఆర్‌టి వీధిలలో - ప్రజల సమస్యలు నేరుగా విన్నారు. పెండింగ్ సమస్యలపై తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పాదయాత్రలో ప్రజలు పేర్కొన్న ప్రధాన సమస్యలు ; మురికి కాలువల శుభ్రత కాలువల నిర్మాణం, పాడైపోయిన సీసీ రోడ్ల పునర్నిర్మాణం, తాగునీటి సరఫరాలో లోపాలు, పాడైపోయిన విద్యుత్ స్తంభాల మూలంగా ఏర్పడిన సమస్యలు, ముఖ్యంగా చేనేత కార్మికుల విద్యుత్ సమస్యలు, కొత్త విద్యుత్ స్తంభాల అవసరం, వితంతువుల పెన్షన్, వృద్ధాప్య, అంగవైకల్య పెన్షన్లు, ప్రధాన రహదారుల్లో కల్వర్టుల నిర్మాణం, ఆరోగ్య సేవల లోపాలు, ఈ అంశాలన్నింటిపై మంత్రి ప్రత్యక్షంగా స్పందించారు. తక్షణమే అధికారులతో మాట్లాడి, పరిష్కార మార్గాలను సూచించడంతో పాటు తన కార్యాలయ సిబ్బందిని చర్యలు పర్యవేక్షించేందుకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల జీవితాల్లో మార్పు ప్రారంభమైంది. అరాచక పాలనకు తెరదించి, అభివృద్ధి సంక్షేమాన్ని సమంగా తీసుకొస్తున్నాం. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించడమే మా బాధ్యత. ధర్మవరం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో నిరంతర కృషి చేస్తాను, అని మంత్రిగారు అన్నారు. ఇప్పటివరకు 110 కోట్ల రూపాయలతో విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రణాళిక (దీశిళి) ప్రభుత్వానికి సమర్పించబడింది. రూ. 9 కోట్లతో ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా రోడ్లు, కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించబడ్డాయి. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డీసిల్టింగ్, మురుగు నీటి కాలువల క్లీనింగ్ మిగతా 2 లో..

02ATP27_02ATP27.qxd 11-07-2025 PM 11:06 Page 1



## కలశంను దోచుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు

డి.హిరెహాళ్ జూలై 11 ప్రభాతవార్త



ఈశ్వర ఆలయం పై దోపిడీకి గురైన కలశం

పురాతనమైన ఈశ్వర దేవాలయంపై ఏర్పాటు చేసిన కలశం ను గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లారు. డి.హిరెహాళ్ మండలం కుడ్లూరు గ్రామస్తులు అందించిన వివరాల మేరకు చోళుల పరిపాలనలో ఈశ్వర ఆలయం పై ఏర్పాటుచేసిన కలశం కోట్ల రూపాయలు విలువ చేస్తుందని 2024 సంవత్సరం నుండి ప్రచారంలో ఉందని అప్పట్లో సార్వత్రిక ఎన్నికల రావడంతో దుండగులు ప్రయత్నాలు మానుకున్నారని గ్రామస్తులు తెలిపారు. గత బుధవారం రోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం పైకి వెళ్లేందుకు నిచ్చెన వేసుకుని కలశం ను దోచుకు వెళ్లడం జరిగిందని ఈ కలశం కోట్ల విలువ చేస్తుందని ప్రచారంలో ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దుండగులకు సహాయ సహకారాలు అందించడంతో ఆ దుండగులు అర్ధరాత్రి సమయంలో ఈ ఘాతుకానికి ఒడిగట్టారని గ్రామస్తులు ఆరోపణలు చేశారు. గత సంవత్సరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఈశ్వర ఆలయం పై ఉన్న కలశంను తమకు ఇస్తే గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని చెప్పారని గ్రామస్తులు వారి ప్రతిపాదనను అంగీకరించకపోవడంతో అప్పట్లో వారి ప్రయత్నాలను విరమించుకున్నారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఈ విషయం తెలియపరిస్తే ఒప్పుకోరు అన్న సంశయంతో ఆ ముగ్గురు దుండగులతో చేయి కలిపి ఈ ఘాతకానికి వడగట్టి ఉండవచ్చని గ్రామస్తులు వాపోయారు. ఈశ్వరాలయంపై కలశం దోచుకెళ్లిన దుండగులకు రాజకీయ పలకబడి, అండదండలు ఉండడంతోనే ఈ సంఘటనకు పాల్పడి ఉండవచ్చని గ్రామస్తులు తెలిపారు. దోపిడీకి గురైన కలశం విషయమై రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ చరవాణి ద్వారా ప్రభాతవార్త విలేకరి సంప్రదించగా సమాచారం అందుకుని గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ఈ విషయమై గ్రామస్తులను విచారించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామస్తులు ఫిర్యాదు చేయకపోయినా తాను స్థానిక ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి, సిబ్బందితో ఇప్పటికే రెండు పర్యాయాలు గ్రామాన్ని సందర్శించి సంఘటన జరిగిన ఈశ్వరాలయం ను పరిశీలించి చట్టపరంగా తాము తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని, దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ తెలిపారు. గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తే తమ దర్యాప్తు కు దోహదపడుతుందని సీఐ చెప్పారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

డి.హిరెహాళ్ జులై 11 ప్రభాతవార్త

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను వైకాపా మాజీ మండల కన్వీనర్ బోయ వన్నూరుస్వామి ఉపాధ్యాయ బృందం, తన మిత్ర బృందంతో కలిసి సన్మానించి సాగనంపారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం హెచ్ సిద్దాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న జి రామాంజనేయులు కె రామాంజనేయులు విశాలాక్షి లను సన్మానించి వారి సేవలను ఆయన కొనియాడారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో ఈ ముగ్గురు ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, ఇతర అంశాలపై చైతన్య పరుస్తూ ప్రయోజకులగా తీర్చిదిద్దడం విశేషమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ముగ్గురి స్థానంలో బదిలీపై తమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులు మరింత చెరువు తీసుకుంటూ ప్రస్తుతం అన్న ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్, ఉపాధ్యాయులు కాంతరాజు, గిరిజాపతి, హనుమంత, రాయప్ప, వీరాస్వామి, రాధాకుమారీల తో కలిసి సమన్వయంగా పనిచేస్తూ తమ విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు అన్ని రంగాలందు వారిని తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి ఎదిగేలా బోధన చేస్తూ మీ శిష్యులుగా వారిని ఉన్నత స్థానంలో చూడాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ బృందం తమ పాఠశాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా వారికి తెలియపరిచారు.

## ఉపాధి హామీ అవకతవకలపై విచారణ చేసిన సలీంభాష



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూలై 11 ప్రభాతవార్త

మండలంలోని బైరసముద్రం గ్రామంలో ఉపాధి హామీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ అనంతపురం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చిన బైరసముద్రం గ్రామ అర్జీదారుడు పెన్నప్ప ఫిర్యాదు మేరకు గ్రామంలో ఉపాధి హామీ ద్వారా పనులను జెసిబి యంత్రాలతో గ్రామంలో ఉపాధి హామీ పనులకు చేపట్టి ఉపాధి హామీలు అక్రమాలు చేస్తున్నారని పనికి వెళ్లకుండా ఇంట్లో ఉన్న వెళ్ళని వారి పేర్లు నమోదు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు శుక్రవారం డ్వామా పీడీ సలీం భాష ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బైరసముద్రంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు గ్రామస్తులతో కలిసి ఉపాధి హామీ ద్వారా చేసిన పనులను పరిశీలించి అక్రమాలు చేసినట్టు తేలితే తగిన చర్యలు తీసుకుంటామని డ్వామా పిడి సలీం భాష తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి

గుమ్మఘట్ట, జూలై 11, ప్రభాతవార్త



మృతి చెందిన యువకులు

గుమ్మగట్ట మండలం బీటీ ప్రాజెక్టు నందు చేపలు వేటకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి చెందారు. గ్రామస్తులు తెలియజేసిన వివరాలమేరకు కర్ణాటక కు చెందిన రాంపురం యువకుడు రాయదుర్గంలో పెళ్లి చేసుకున్న జబీవుల్ల 32 తన స్నేహితుడు రాయదుర్గం కు చెందిన మన్సూర్ 30ఇద్దరూ గురువారం గుమ్మగట్ట మండలం బీటీపీ ప్రాజెక్టులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాద వశాత్తు నీళ్లలో పడి గురువారం సాయంత్రం మరణించినట్టు సమాచారం శుక్రవారం మధ్యాహ్నం శవాలను వెలికి తీయడం జరిగింది పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## కంప్యూటర్లకు మరమ్మతులు



పనిచేస్తున్న కంప్యూటర్లతో సేవలందిస్తున్న ఉద్యోగులు.

వార్త ప్రభావం

హిందూపురం టౌన్ జులై 11 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డు సచివాలయాలలో కంప్యూటర్లు మొరాయించడంతో గత 15 రోజులుగా వార్డు సచివాలయాలలో తల్లికి వందనం అందని లబ్ధిదారులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో పాటు ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు తదితర సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గురువారం ప్రభాతవార్త దినపత్రికలో సాంకేతిక లోపం సేవలకు అంతరాయం పేరుతో ప్రత్యేక కథనం వెలువడింది. వార్తా కథనానికి స్పందించిన అధికారులు కంప్యూటర్లకు గురువారం మరమ్మతులు చేపట్టి శుక్రవారం కంప్యూటర్లను సచివాలయ సిబ్బందికి అందజేశారు దీంతో రెండు సచివాలయాలలో సేవలు తిరిగి కొనసాగుతున్నాయి.

## పంచాయతీల పురోగతిపై శిక్షణ సూచిక



శిక్షణ ఇస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం జులై 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగనాయకులు ఆధ్వర్యంలో "పంచాయితీ పురోగతి సూచిక 2.0" ఆర్థిక సంవత్సరం 2023 24 యొక్క శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంను ట్రైనర్ యోగేష్ మరియు అసిస్టెంట్ ట్రైనర్ ఆంజనేయులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల అధికారులు ఎంఈఓ ఓబుళపతి , అగ్రికల్చర్ ఏవో , ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ సుబ్బరాయుడు హౌసింగ్ ఏఈ , ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యం పట్ల మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి : డాక్టర్ మహమ్మద్ షరీఫ్



ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్న డాక్టర్స్

కనేకల్ జూలై 11 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాహిక్ మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ. గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గర్భధారణ నియంత్రణ జనాభా నియంత్రణ జనాభా పెరుగుదల వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం కోసం మంచి హారాన్ని తీసుకోవడంతో పాటు పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతను క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. పలు ఆరోగ్యం గురించి విశేషాలను క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహిక్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ రాజు డాక్టర్ నిరీష స్టాఫ్ నర్సులు రామ సుబ్బమ్మ, అన్నపూర్ణ, ధనలక్ష్మి వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ జనాభా దినోత్సవం

### ఫైవ్ బిలియన్ మార్కు దాటిన ప్రపంచ జనాభా




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనాభా దినోత్సవ సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూలై 11 ప్రభాతవార్త :

ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న సందర్భంగా ఫైవ్ మిలియన్ డే నినాదంతో అంతర్జాతీయ జనాభా దినోత్సవం పట్టణములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఎస్విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. హర్షలత అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును ఫైవ్‌బిలియన్‌డేగా గుర్తించారన్నారు.. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారన్నారు. ఆయన ప్రతిపాదనను అనుసరించి, 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం గవర్నింగ్ కౌన్సిల్ ఈ దినోత్సవాన్ని స్థాపించిందని, ఆ తర్వాత, 1990 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా ప్రపంచ జనాభా దినోత్సవాన్ని కొనసాగించాలని నిర్ణయించిందని, నేటి యువత నాణ్యమైన మానవ వనరులుగా తయారు అవ్వాలని తెలిపారు. అర్థశాస్త్ర అధ్యాపకుడు, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్. శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనాభా సంబంధిత సవాళ్లను పరిష్కరించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను తెలియచేసేవిదంగా ఉన్నదని, కాలక్రమేణా ప్రపంచ జనాభా దినోత్సవం దృష్టి జనాభా వృద్ధి నుండి మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, కుటుంబ నియంత్రణ వంటి విస్తృత సమస్యల వైపు మళ్లిందని, మానవ హక్కులు, ముఖ్యంగా పునరుత్పత్తి హక్కులు, ఎంపికల గురించి మాట్లాడటానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదికగా మారిందన్నారు. కోర్డినేటర్ ప్రభావతి మాట్లాడుతూ జనాభా వృద్ధి వనరులు, పర్యావరణంపై చూపే ప్రభావం గురించి అవగాహన పెంచడంపై దృష్టి సారిస్తారన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పునరుత్పత్తి ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడాన్ని ప్రోత్సహించడం కూడా ఈ దినోత్సవ లక్ష్యాలలో ఒకటని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు షౌకత్ ఆలీ,జోష్ణ,కవిత, శశికిరణ్, చాముండేశ్వరమ్మ, మోనిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సభ్యులు

కళ్యాణదుర్గం రూరల్ జూలై 11 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు 74 వ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు ఎంప్లాయిస్ యూనియన్ వారు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వారు ఎంప్లాయిస్ యూనియన్ గొప్పతనాన్ని తెలియజేస్తూ యూనియన్ కార్మికుల శ్రేయస్సుల కోసం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను గూర్చి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగుల శ్రేయస్సు కోసం యూనియన్ ఎటువంటి ఉద్యమాలకు పులుపునిచ్చిన ప్రతి ఒక్కరూ సన్నద్ధమై ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఆర్ వి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు టి కే మూర్తి, తిమ్మప్ప, డిపో ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఆర్టీసీ డిపో ఉద్యోగులు, రఫీ, రామకృష్ణ, కదిరప్ప, ప్రకాష్, లింగప్ప, రాజశేఖర్, రాజా, గ్యారే సెక్రెటరీ ప్రతాప్, గ్యారేజ్ ఉద్యోగులు ఉమాపతి, ఫణి కుమార్ తదితరులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడిగా సాకే పురుషోత్తం

### -విద్యారంగ సమస్యల పరిష్కారమే అజెండాగా ముందుకు

ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త



చేతులెత్తి ఐకమత్యాన్ని చాటుతున్న జేఏసీ నాయకులు



జేఏసీ అధ్యక్షులు సాకే పురుషోత్తం

విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా సాకే పురుషోత్తం ఎన్నికయ్యారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణంలో శుక్రవారం సమావేశమైన వివిధ విద్యార్థి సంఘాల నాయకులు జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జేఏసీ ఉపాధ్యక్షులుగా భీమేష్, పృధ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా హిరణ్య, కార్యదర్శిగా భాస్కర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కుమార్‌స్వామి, కోశాధికారిగా ముండ్ల రాము, అధికార ప్రతినిధిగా గణేష్, కార్యనిర్వహక కార్యదర్శిగా మనువుల నగేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎరుకుల మహేంద్ర, ఎం.ధనుంజయ. రామాంజినేయులు, చెన్నకేశవులు, ప్రిన్స్, సలహాదారులుగా మీనుగ మధుప్రసాద్, సాకే రమేష్, నల్లపోతుల రాజశేఖర్ కొనసాగనున్నారు. ఈ సందర్బంగా జేఏసీ నూతన బాధ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో మౌళిక వసతులు మెరుగు, దూర ప్రాంతాల నుండి పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, గురుకులాల్లో మౌళిక వసతుల కల్పన, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడి నియంత్రణ, స్కూల్ బస్సుల కండీషన్ మెరుగు తదితర అంశాలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు, చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు పక్కా రహదారి నిర్మాణానికి ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని వివరించారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ప్రపంచ జనాభా దినోత్సవం

### -అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది

ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవం దృశ్యం

మండల పరిధిలో ని రాకెట్ల పీహెచ్ సీలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం జరిగిం ది. వైద్యాధికారిణి డాక్టర్ పావని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగ య్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భాధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అనేనినాదంతో ఈఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం జరుగుతోందన్నారు. బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కోసం కండోమ్‌లు అంతర ఇంజక్షన్, మధ్యంతర ఐయుసీడీ గర్భనిరోధక మాత్రలు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వర్ణలత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్‌టెక్నీషియన్లు విజయప్రసాద్; గౌస్‌పీరా పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు

### - ఈ ఉద్యోగిపై చర్యలు లేవా..!





ఆధార్ అప్‌డేట్ అక్‌నాలెడ్జ్‌లో డబ్బు కనబడకుండా దానిని చింపి వేసి ప్రజలకు ఇచ్చిన రషీదు

అగళి, జులై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి సచివాలయంలో పని చేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ ఆధార్ అప్‌డేట్‌కు ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. డిజిటల్ అసిస్టెంట్ ఆధార్ అప్‌డేట్ సమయంలో ప్రజల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన డబ్బుకన్నా అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఆధార్‌కార్డులో పేర్లు నమోదు, పుట్టిన తేదీ, చిరునామా, లాంగ్వేజ్ మార్పు, వీటిలో ఏది మార్చుకున్నా కేవలం 50 మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని కలిపి చేసుకున్నా 50 మాత్రమే. బయోమెట్రిక్ అప్‌డేట్ చేస్తే 100 రూపాయలు తీసుకోవాలి, కొత్తగా పుట్టిన పిల్లలకు ఆధార్ పూర్తి ఉచితం. 5 సంవత్సరాలు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ ఉచితం కానీ ఈ డిజిటల్ అసిస్టెంట్ ఏది అప్‌డేట్ చేసినా 100 నుంచి 150 వసూలు చేస్తున్నారని నమోదు తర్వాత ఇచ్చే రషీదులో నగదు కనపడకుండా చింపి వేసి ఇవ్వడం జరుగుతోంది. ఇది ఏంటని ప్రజలు ప్రశ్నిస్తే మీ ఆధార్ అప్‌డేట్‌ను రద్దు చేస్తానని బెదిరిస్తున్నాడని, ఈ విషయాన్ని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని అంటున్నాడన్నారు. బహిరంగంగానే 150 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆధార్ అప్‌డేట్ చేసుకుంటున్నవారు తెలిపారు. ఒకవేళ అధిక డబ్బులు ఇవ్వని పక్షంలో ఆధార్ అప్‌డేట్ కాకుండా సమస్యలు సృష్టిస్తున్నారని, ఇతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, అగళి ప్రజలు కోరుతున్నారు.

## కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు

**మొదటిపేజి తరువాయి...** పదవులు చేపట్టిన ప్రజా ప్రతినిధులు కష్టపడి ప్రజలకు సేవలు అందించినప్పుడే తిరిగి ఎన్నికల్లో ఎన్నుకుంటారని గుర్తు చేశారు. ఈ ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నీతి నిజాయితీగా తెలుగుదేశం పార్టీకి ప్రజలకు సేవలు అందించిన విజయ్ కుమార్ ను , సొసైటీ డైరెక్టర్లు తిప్పా నాయక్ ,చిన్న కుళ్ళయప్ప ను ప్రత్యేకంగా అభినందించారు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరూ తగిన గుర్తింపు కోసం పనిచేసే వాళ్లు కొందరు పార్టీ కోసం ఇలాంటి గుర్తింపు కు ప్రాధాన్యత ఇవ్వకుండా కష్టపడి పనిచేసే వారు మరికొందరు ఉంటారని అలాంటి కోవకు చెందినవారే విజయ్ కుమార్ అన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జరిగిన అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి తెలుగుదేశం పార్టీ కోసం, ప్రజల కోసం కరోనా కూడా లెక్కచేయకుండా పనిచేశారని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలను గుర్తించి భవిష్యత్తులో అలాంటి వారికి తగిన న్యాయం చేస్తామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. అంతేకాకుండా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కాగా పుట్టపర్తి మండలంలోని పెదబల్లి పంచాయతీలో సుమారు 6500 మందికి పైగా జనాభా ఉన్నారని ఇక్కడ ప్రజల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పెదపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా పెదపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల రాచవారి పల్లికి చెందిన ప్రసాద్ అనే రైతు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడంతో అతనికి పెదపల్లి సహకార సొసైటీ తరఫున రూ 2లక్షల రూపాయల బీమాను ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా మృతుడు ప్రసాద్ భార్య చంద్రకళకు ఆర్థిక సహాయక చెక్కును అందజేశారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన కొండూరు విజయకుమార్ కు పూలమాలవేసి శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ డైరెక్టర్లు తిప్పా నాయక్ చిన్న కుల్లాయప్ప ,టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, మాజీ ఎంపీపీ వెంగళమ్మ చెరువు సింగల్ విండో ప్రెసిడెంట్ శ్రీరామ్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ, పెడపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు చెన్నారెడ్డి ,రాచువారిపల్లి సర్పంచ్ వెంకటప్ప , బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గంగాధర్ అమడుగురు టిడిపి సీనియర్ నాయకులు శ్యాంబాబు ,సహకార సొసైటీ సీఈవో చెన్నారెడ్డి ,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో సంవత్సరం పాలన పూర్తి..!





**మొదటిపేజి తరువాయి...** కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఎక్స్టెండెడ్ ఏరియాల్లో విద్యుత్, రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ – గత ప్రభుత్వ పాలనలో పట్టణ అభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. మంత్రిగారి నాయకత్వంలో మళ్లీ ప్రజల విశ్వాసం తెచ్చుకున్నాం. ప్రజల ఇంటి వద్దకే పాలనను తీసుకెళ్లిన ఈ పాదయాత్ర ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని అన్నారు. తదనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ – కూటమిగా పనిచేసే మన లక్ష్యం ఒక్కటే – ప్రజలకు మేలు. మంత్రిగారు చేసిన ఈ పాదయాత్ర ద్వారా ప్రజల మనస్సుల్లో మళ్లీ విశ్వాసం నాటబడింది. ప్రజల సమస్యలపై గంభీరంగా స్పందిస్తున్న నేతలతో రాష్ట్రానికి మంచి జరుగుతుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, మండలాల అధ్యక్షులు చంద్ర, రాము, భాస్కర, ఓబులేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, నరేంద్ర, ఫణి కుమార్, జనసేన నాయకులు రాజారెడ్డి, శ్యామ్, డిష్ రాజు, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరిస్తున్న మేఘాలు కరుణించని వరుణ దేవుడు

**మొదటిపేజి తరువాయి...** విత్తడానికి సిద్ధంగా ఉంచుకున్న విత్తనాలు అదును దాటి పోతుందన్న భయంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. వారంలో వర్షం రాకపోతే విత్తనాలు అమ్ముకునే పరిస్థితి. గత సంవత్సరంలో కూడా అరకొర వర్షాలు కురవడంతో బోరు బావుల్లో నీళ్లు రాక ఉద్యానవన పంటలు కళ్ళముందే నిట్ట నిలువున ఎండిపోతున్న ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు మిన్న కుండి పోయారు. గత సంవత్సరం ప్రభుత్వ లెక్కల ప్రకారం మండలంలో ఉద్యానవన పంటలు ఎక్కువ సాగు చేస్తున్న గ్రామాలు కునుకుంట్ల, శివంపల్లి, చిల్లకొండయాపల్లి, తాడిమర్రి, మోదుగులకుంట, మద్దెల చెరువు, పిన్నదరి, ఏకపాదం పల్లి, మరవ పల్లి, అగ్రహారం తదితర గ్రామాలలో ఉద్యానవన పంటలు ఎకరాలలో ఈ విధంగా ఉన్నాయి.బత్తాయి (చీని)8393ఎకరాలు, అరటి 1645, దానిమ్మ 448, మామిడి 300, ఎకరాలలో సాగు చేస్తున్నారు. నీరు లేక ఈ ఉద్యాన పంటలు బ్రతికించుకోవడం కోసం రైతులు బోరు బావులు లక్షల్లో ఖర్చుపెట్టి తవ్విస్తున్నారు అయినా నీరు పడటం లేదు. రైతుల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. మండల పరిధిలో నీరు లేక ఇప్పటికే కొన్ని వేల చెట్లు ఎండిపోయాయి.గత ప్రభుత్వంలో రైతులకు పంట బీమా ప్రభుత్వమే చెల్లించేది ఇప్పుడు ప్రభుత్వం రైతుల వాటాగా రైతే పంట బీమా చెల్లించాలని చెబుతుంది. గత సంవత్సరం కూడా వర్షాల లేక ప్రభుత్వం అత్యంత కరువు మండలంగా ప్రకటించింది. ఈ సంవత్సరం వర్షాలు లేని కారణంగా రైతులకు ఎక్కడ అప్పులు దొరికే పరిస్థితి లేదు. రైతులు అప్పు చేసి పంట బీమా చెల్లించే పరిస్థితిలో లేరు.అందువలన రైతు వాటా పంట బీమా ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.గత సంవత్సరంలో ఎగువన భారీ వర్షాలు కురిసినా రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా ఉన్నా కూడా హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని ఒక్క చెరువుకు కూడా నీరు నింప లేకపోయారు. గత సంవత్సరం చెరువుల ను నింపి ఉంటే ఈ సంవత్సరం రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదు. నియోజకవర్గంలో గత సంవత్సరం తాడిమర్రి మండలాన్ని అత్యంత కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం మండలానికి ఎటువంటి లబ్ధి చేకూర్చకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సంవత్సరమైనా ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడం తో జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉంది కనుక కాలువల్లో పూడిక తీయించి మండలంలోని అన్ని చెరువులు నింపి మండలంలోని కరువు ఛాయలు లేకుండా చూడాలని రైతులు ఆశిస్తున్నారు. మండల ప్రజలకు రైతులకు త్రాగు, సాగు నీటి కొరత తీర్చాలని కోరుకుంటున్నాము.

03ATP11_03ATP11.qxd 11-07-2025 PM 11:08 Page 1



## వృద్ధాశ్రమ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సీనియర్ సిటిజన్ల కోసం జాతీయ రక్షణ మరియు జాతీయ కార్యాచరణ సంస్థ వారిచే ప్రతిపాదన చేయబడి వృద్ధులను సంరక్షణ చేసే వారి కోసం డైరెక్టర్, హెరిటేజ్ ఫౌండేషన్ రీజినల్ రిసోర్స్ మరియు శిక్షణ సెంటర్, హైదరాబాద్ వారి సహకారంతో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల 8 వృద్ధాశ్రమల నిర్వహకులకు, వృద్ధుల సంరక్షకులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమల నిర్వ హకులు, వృద్ధాశ్రమ సంరక్షకులు ఇంకా మెరుగైన సేవలు అందించేలా ఉపయోగ పడుతుందని వారు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు కోరారు. వృద్ధాశ్రమల నిర్వహకులు, వృదా ధ్రమ సంరక్షకులకు జి.అర్చన, సహాయ సంచాలకులు, రవి, ప్రాజెక్ట్ డైరెక్ట ర్, హెరిటేజ్ ఫౌండేషన్, హైదరాబాద్ వారు ప్రశంసా పత్రాలు అందజే యడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో విభిన్నప్రతిభా వంతుల సంక్ష మ శాఖ సిబ్బంది మరియు వసతి గృహ సిబ్బంది వివరాలు అందరూ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురు వందన కార్యక్రమం




మాట్లాడుతున్న ఉప ప్రిన్సిపాల్ డా.సహదేవుడు

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

అనంతపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గురు వందన కార్యక్రమాన్ని అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహ సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమా న్ని నాలుగు వేదాలను రచించిన మహర్షి వేదవ్యాసుని స్మరించుకుంటూ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఉప ప్రిన్సి పల్ డా.సహదేవుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఎబిఆర్ఎస్ఎం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డా.జి.రాజ శేఖర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ఇది గురువు, శిష్యుడి మధ్య ఉన్న పవిత్ర సంబంధాన్ని బలపరిచే ఒక మహత్తరమైన కార్యక్రమమని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు డా.నాగభూషణ్, ఇటీవల కాలంలో విద్యార్థులచే ఉపాధ్యాయులపై శారీరక దాడుల పెరుగుతున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాజం తీవ్రంగా పరిగణించవలసిన విషయం అని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథులుగా హాజరైన డా.జి.ఎల్. ఎన్.ప్రసాద్, డా.సుధం వంశీ, డా.అంకే శ్రీనివాస్ వేదాలు, ఇతిహాసాలలోని ఉదాహరణల ఆధారంగా ఒక మంచి గురువు లక్షణాలను వివరించారు. వేదవ్యాస మహర్షి ఎలా గొప్ప పండితుడిగా ఎదిగారో వివరించడంతో పాటు నాలుగు వేదాల ప్రాముఖ్యతను వివరించారు.

## కణేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి - పిడిఎస్‌యు నాయకులు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

విజయవాడలో కమిషనర్ కళాశాలల విద్యాశాఖ అధికారి డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా(ఐఏఎస్)కి పీడీఎస్‌యు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతపురం జిల్లాలోని కనేకల్ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.విరేంద్ర ప్రసాద్..కణేకల్ మండలం లో డిగ్రీ కళాశాలను, ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కే.భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.వీరేంద్ర ప్రసాద్, ఐ.రాజేష్ మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా కణేకల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం పోరాటాలు చేస్తోందన్నారు. ప్రభుత్వాలు మారినా డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయక పోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అర్థం చేసుకోవాలన్నారు. కణేకల్లు మండల వ్యాప్తంగా 1000కి మందికి పైగా విద్యార్థులు ప్రతి సంవత్సరం డిగ్రీ చద వాలంటే 30 కిలోమీటర్ల అవతలికి వెళ్లాల్సిన పరిస్థితి అనేక మంది విద్యార్థిని విద్యార్థులపై చదువులు చదవలేక అర్థాంతరంగా మానేసి పనులకు వెళ్తు న్నారు. దీనిపై గతంలో ఎమ్మెల్యేలకి, విద్యాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకుండా పోయిందన్నారు. వేలాది మంది విద్యార్థులు చదు వుకు దూరమైనారన్నారు. ఈ దుస్థితిని అర్థం చేసుకొని కణేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమా లకు శ్రీకారం చుడదామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, జిల్లా కోశాధికారి బండారు శంకర్, రాష్ట్ర నాయకులు రమణ, పిడిఎస్యు నాయకులు తేజ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



మృతి చెందిన జగన్నాథ్‌రెడ్డి



జగన్నాథ్‌రెడ్డి ఫైల్‌ఫోటో

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామానికి చెందిన జగన్నాథ్‌రెడ్డి (47) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు.. జగ న్నాథ్‌రెడ్డి హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. అతనికి భార్య సుజాత, 3 సంవత్సరాల కుమారుడు ఉన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సొంత గ్రా మం కొరివిపల్లి గ్రామానికి వచ్చిన అతను తోట వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అయితే సాయంత్రం జగన్నాథ్‌రెడ్డి అన్న వెంకటనారాయణరెడ్డి తన తోటలో అనుమాన స్పదంగా బోర్లా పడుకున్న వ్యక్తిని గమనించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు వెళ్లి అతన్ని పరిశీలించగా మృతి చెందినట్లు తెలుసుకుని బోరున విలపించారు. వెంటనే సంఘటన వివరాలను ఎస్ఐ విజయ్‌కుమార్ తెలియ పరిచారు. దంతో ఎస్ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని జగన్నాథ్‌రెడ్డి మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జనాభా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.

కూడేరు, జులై 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం కూడేరు లో ప్రపంచ జనాభా దినోత్స వం పురస్కరించుకుని వైద్యాధి కారిణి డాక్టర్ పి.ఉషారాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్యవివాహాలు పిల్లలకు తల్లిదండ్రులు చేయకూడదని, స్త్రీ వివాహ వయస్సు 18సం "బిడ్డకు బిడ్డ వ్యవది కనీసం 3సం "పాటించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదీన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అన్నీ రకాల రక్త పరీక్షలు చికిత్స చేసి ఉచితంగా మందులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అదేవిదంగా అవసరం ఉన్న గర్భిణీ స్త్రీలకు ఉచితంగా స్కానింగ్ సెంటర్స్‌కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్‌ఓ బాల సరోజ, సూపర్ వైజర్స్ రవీంద్ర, యశోద, యంయల్‌హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

## డిఈఓ, ఆర్ఐఓలను సస్పెండ్ చేయాలి - జేపసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



జేపసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు డీఈవో, ఆర్ఐఓ లను విధుల నుంచి తొలగించాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంత నగరంలో జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ జీవోలు ప్రకారం ఏ విద్యాసంస్థలైనా పుస్తకాలు, యూనిఫామ్, మెటీరియల్ అమ్మకూడదు కానీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు స్కూలు, కాలేజీల్లోనే సొంతంగా దుకాణం ఏర్పాటు చేసుకొని తమ విద్యాసంస్థల పేర్లను ముద్రిం చుకొని మూడు పూలు ఆరు కాయలు లాగా పుస్తకాల వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు, బలహీన, దివ్యాంగుల, పేద విద్యార్థులకు ఎక్కడ 25 శాతం సీట్లు కేటాయించారో తెలి పాలని డిమాండ్ చేశారు. ఈ అధికారులకు ముడుపులు కావాలంటే తాము విద్యార్థి సంఘాలుగా బిక్షాటన చేసి ముడుపులు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ వాహనంలో తిరుగుతూ లక్షలాది రూపాయలు వేతనం రూపంలో తీసుకుంటూ కనీసం కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలకు దోపిడీని అరికట్టక పోతే మరి ఎందుకు ఈ అధికారులని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

### - పేదరిక నిర్మూలనే లయన్స్‌క్లబ్ లక్ష్యం - ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు - లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా రఘువీర్‌రావు, పత్రా శ్రీనివాసులు





లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రఘువీర్‌రావు, పత్రా శ్రీనివాసులు

పామిడి, జులై 11 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్య క్షులు డాక్టర్ నల్లపాటి తిరు పతినాయుడు, వైస్ గవర్నర్ విరు పాక్షిరెడ్డి పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నిక చేయటం జరిగిందని శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, విరుపాక్షిరెడ్డి తెలియజేశారు. పామిడి లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా రఘువీర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పత్రా శ్రీనివాసులు, కోశాధికారిగా షేక్షావలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేవకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన లయన్స్‌క్లబ్ ద్వార అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూనే ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం ఉచిత వైద్యశిభిరాలను నిర్వహిస్తూ నిరుపేదలకు వైద్యసేవలను అందజేసున్నామని వివరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రఘువీర్‌రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నిడిపిస్తు న్నామని అందువల్ల ప్రతి ఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగ స్వాములు కావాలని కోరారు.

## మూడు మండలాల మహాసభను జయప్రదం చేయండి - సిపిఐ నేతలు




మాట్లాడుతున్న సిపిఐ నేత ఆదెప్ప

రాప్తాడు, జులై 11 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాప్తాడు మండలం బండమీదపల్లె శాఖ మహాసభ ఆదెప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాప్తాడు ఆత్మకూరు అనంతపూర్ రూరల్ మండల్ మూడు మండలాల మహాసభ కందుకూరు గ్రామంలో 27, 28 తారీఖుల్లో జరగనుంది 27వ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతున్నారు అని అన్నారు. రైతులు కార్మిక కర్షక ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు, అలాగే 28వ తారీఖున ప్రతినిధుల మహాసభ నిర్వహించుకోవడం జరుగుతుంది. గత మూడు సంవత్సరాల కాలం పాటు నిర్వహించిన కార్యక్రమాలు చర్చించి రాబోయే మూడు సంవత్సరాల భవిష్యత్తు కార్యక్రమా లు నిర్వహించుకుని ఉద్యమాలు చేపడతామన్నారు. అదే విధంగా సిపిఐ రాష్ట్ర మహా సభలు ఆగస్టు 25 నుంచి 25 వరకు ఒంగోలు పట్టణంలో జరుగునున్నాయి ఆగస్టు 23వ తారీఖున "శ్రమ జీవుల శంక రావం" నినాదంతో చలో ఒంగోలు కార్యక్రమాన్ని చేపటడం జరుగుతు ంది ఈ మహా సభకు లక్షల మంది కలిసి అవకాశం ఉంది అని రవీంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం చలపతి శాఖ సహాయ కార్యదర్శి నాగరాజు, ఏ రాజన్న, నారాయణస్వామి, శేఖర్,బి రాజన్న, సూర్య నారాయణ,ఇటిక నల్లప్ప, మల్లన్న, ఓల్‌పతి ,ఆజప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ ఎంపిక వాయిదా - తోపులాడుకున్న తెలుగు తమ్ముళ్లు



మాట్లాడుతున్న పరిశీలకుడు వేలూరు రంగయ్య



తోపులాడుకుంటున్న టిడిపి నాయకులు

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దుర్గాంజినేయస్వామి కొండపై శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ ఎంపిక కొరకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకునిగా వేలూరు రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎంపికలో ఇరు వర్గాలు పోటా పోటీగా జన సమీకరణ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా పరిశీలకులు వేలూరు రంగయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు పదవి కోరుకునేందుకు అర్హత ఉందని, అయితే ప్రజా స్వామ్య బద్ధంగా కార్యకర్తలు, నాయకుల సమ్మెతతో ఎంపిక జరుగుతుందన్నారు. అయితే గతంలో అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మండల కన్వీనర్‌పదవి కోసం 18 మంది పేర్లు ఇచ్చారని, ఇంకా ఎవరైనా ఆశా వహులు ఉంటే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మరో ఇద్దరు తమకు కన్వీనర్ పదవి కావాలని పేర్లు సూచించడంతో మొత్తం 20 మంది కన్వీనర్ పదవి కోసం పోటీ పడ్డారు. ఎవరూ వెనక్కి తగ్గక పోవడంతో పరిశీలకుడు విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఐవిఆర్ సర్వేతో ప్రజా ఆమోదం కలిగిన నాయకున్ని ఎంపిక చేస్తామని ఆయ న తెలిపారు. ఇంతలోనే ఇరు వర్గాలు తమకే పదవులు కావా లంటూ బాహా బాహి తోపులా డుకోవడంతో ఒక్క క్షణం సమా వేశంలో ఉద్రిక్తత నెలకొంది. సిఐ కౌలుట్ల, ఎస్ఐ విజయ్‌కుమార్ సమావేశ ప్రాంతా నికి వచ్చి ఇరు వర్గాలకు సర్ది చెప్పి ఏదైనా విషయం ఉంటే కూర్చుని చర్చిం చుకోవాలని గొడవల వరకు వెళ్లరాదని తెలిపారు. అయితే ఇరువర్గాలు శాంతిం చకపోవడంతో పోలీ సు లు వారిని అక్కడి నుంచి పంపించేశారు. ఈ సమావేశంలో టీడీపీ సీని యర్ నాయకులు లాయర్ ఈశ్వ ర్‌రెడ్డి, మండల కన్వీనర్ గుత్తా ఆదినా రాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతి నిధి దేగల కృష్ణ మూర్తి, శింగనమల సహకార సంఘం అధ్య క్షులు గుర్రం లక్ష్మి నారాయణ, గోరంట్ల మారుతి నాయుడు, పెరవలి చిదానం దనాయుడు, పెరవలి చిదానందనాయుడు, మట్ల గొంది అనిల్‌కు మార్, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, అబ్దుల్ జీలాన్, నిదనవాడ చెండ్రా యుడు, మాసుల్ చంద్రమోహన్, నాయీబ్రా హ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, నిదనవాడ విశ్వనాథ్‌రెడ్డి, కుళ్లా యప్ప, చలమయ్య, సి.వెం కటేష్, చెన్నయ్య, బోయ సత్యనా రాయణ, మండల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం : డా.ఈ.బీ.దేవి.డి యం హెచ్ ఓ



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. భ్రమరాంబా దేవి

అనంతపురం వైద్యం జులై 11 ప్రభాతవార్త

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ న్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై 11, వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని ఈ సంవత్సరం థీమ్ , ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్య కరమైన సమయం మరియు అంతరం, అవసరమని ప్రజలలోకి తీసుకెళ్ల డానికి , వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు, తప్పనిసరిగా సం తానాన్ని పొందాలని తద్వారా ఆరోగ్య వంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు, అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అందరం పాటించాలని తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు, క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం ,ఆస్పత్రి ప్రసవాలు, నవజాతశిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ శిశు మరణాలు అరికట్టడానికి ఆరో గ్య సిబ్బంది దీక్షతో పనిచే యాలని పిలు పునిచ్చారు ఈ జిల్లాలో, ముగ్గురు పిల్లలు కలి గిన దంపతులకు లాటరీ ద్వారా, ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కా లిక పద్ధతి పాటిం చిన వారికి ఇద్దరికీ చొప్పున 5000 రూపా యలు, కుటుంబ నియంత్రణ శ్వాసత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5000 రూపాయలు, గైనకాల జిస్ట్‌కు 8000 రూపా యలు, ఏ యన్ యంలకు ,యం ఎల్ హెచ్ పి లకు ,ఆశాలకు ,ఆర్ యం ఎన్ సి ఎస్ కౌన్సిలర్స్‌లకు ఒకొక్కరికి 2500 పారి తోషికం అందించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మహ్మద్ రఫీ , ఎచ్ ఈ ఈ ఓ నాగరాజు, డెమో త్యాగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,సునీల్ ,లక్ష్మీనరసమ్మ, వేణు ,వెంకటేష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్యపన్నుల శాఖ జేసీ బాధ్యతలు స్వీకరణ

### డిప్యూటీ కమిషనర్ కూడా - శుభాకాంక్షలు తెలియజేసిన డీసీ, సీటీవోలు, డీసీటీవో, ఏసీటీవోలు

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

వాణిజ్య పన్నుల శాఖ అనంతపురం డివిజన్ జాయింట్ కమిషనర్ (జేసీ)గా ఇందుకూరి హేమ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న జేసీ టి.శేషాద్రి విశాఖపట్నం-2కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయవాడ-2 జేసీగా పనిచేస్తున్న ఇందుకూరు హేమను బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన జేసీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే డిప్యూటీ కమిషనర్‌గా పి.భాస్కరవల్లి మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీసీ అంబటి మోరళీమోహన్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయనగరం డీసీగా పనిచేస్తున్న పి.భాస్కరవల్లిను బదిలీ చేశారు. ఈ సందర్భంగా జేసీని మర్యా దపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనంతపురం సర్కిల్-1 సీటీవో మౌనిక, అనంతపురం సర్కిల్-2 సీటీవో కూన రాకేష్, కళ్యాణదుర్గం సర్కిల్ సీటీవో సుజిత, తాడిపత్రి సర్కిల్ సీటీవో సోనియ తార,హిందూపురం సర్కిల్ సీటీవో సురేంద్రరెడ్డి,పుట్టపర్తి సర్కిల్ సీటీవో మేరువ చందు, మేనేజర్ సంజీవరెడ్డి, పలువురు డీసీటీవోలు, ఏసీటీవోలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు వేర్వేరుగా జేసీ, డీసీలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన జేసీ వార్తతో మాట్లాడుతూ...తాను 2007లో గ్రూప్-1 ఆఫీసర్‌గా ఎంపికై విజయవాడ కాన్వెంట్ స్ట్రీట్ సర్కిల్ సీటీవోగా ఉద్యోగంలో చేరానని తెలిపారు. 2013లో డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి పొంది గుంటూరు జిల్లా నరసరావుపేట డివిజన్‌కు బదిలీ అయ్యానని, ఆ తర్వాత అక్కడ నుండి రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయ్యానని తెలిపారు. 2022లో జాయింట్ కమిషనర్‌గా పదోన్నతి పొంది విజయవాడ-2కు బదిలీ అయ్యానని, తాజాగా జరిగిన బదిలీల్లో అనంతపురం డివిజన్‌కు బదిలీ అయ్యానని తెలిపారు. సీటీవోలు, డీసీటీవోలు, ఏసీటీవోలు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, జీఎస్టీ డీలర్లు అందరి సహకారంతో 2025-26 ఆర్థిక సంవ త్సరానికి అనంతపురం డివిజన్‌కు ప్రభుత్వం ఇచ్చిన రెవెన్యూ వసూళ్ల లక్ష్యానికి చేరుకుంటామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## ముగిసిన వాహనాల వేలం ప్రక్రియ



వేలం ప్రక్రియ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

అనంతపురం వైద్యం జులై 11 ప్రభాతవార్త

వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఆ శాఖా సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం ప్రక్రియ చేపట్టారు 8 వాహనాలు వేలం వేగా రూ. 97400 తో పాటు జీఎస్టీ 18వేలు వసూళ్ళు అయిందని ,ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధిక మొత్తం వసూలు అయినట్లు అనంతపురం స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు .ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జయనాథరెడ్డి ఇన్స్పెక్టర్లు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలి

### - జిల్లా అధికారులు ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జులై 11 ప్రభాతవార్త

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశిం చారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యా లయం నుండి జీరో పావర్టీ పి4 కార్యక్రమంపై సిపిఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జీరో పావర్టీ పి4 కార్యక్రమాన్ని చేపడు తోందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,316 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను గుర్తించాలన్నారు. ఇప్పటి వరకు 20 మంది మార్గదర్శకులు లాగిన్ అయి రిజిస్ట్రేషన్ అయ్యారని, వారు 813 మందిని దత్తత తీసుకున్నారన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తిం చాలన్నారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో వున్నవారు, ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఈలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్‌షాప్ వారు, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్, తదితర అన్ని రకాల సంస్థలు, అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని, వారికి మార్గదర్శకులకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు, గ్రామ స్థాయి అధికారులకు మార్గద ర్శకుల ఎంపికకు సంబంధించి శనివారం శిక్షణ ఇ వ్వాలని సూచించారు. జిల్లా అధికారులందరూ ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మం కింద ఆగస్టు 15 నాటికి చేరుకోవాల్సిన గమ్యాన్ని చేరుకునే ందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఈ కార్యక్ర మంపై గ్రామ, వార్డు సభలు నిర్వ హించా లని, ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల వద్దకు వెళ్లి చదువు, ఇల్లు, ఇతర ఏ రకమైన సాయం కావాలి, తదితర వివరా లపై సర్వే చేపట్టాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్రస్థాయి అధికారు లు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందు కు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ ఆశోక్‌కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీనివాస్‌యాదవ్, డిఇఓ ప్రసాద్‌బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, డిటిసి వీర్రాజు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎం పిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో ఆరోగ్యంతోపాటు పర్యావరణ రక్షణ సాధ్యం - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



సైక్లింగ్‌ను ప్రారంభిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, జులై 11 ప్రభాతవార్త

సైక్లింగ్‌తో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడవచ్చునని జెఎన్‌టియుఏ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏకి యూనియన్ బ్యాంక్ సోసియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సౌజన్యంతో 30 సైకిళ్లను మంజూరు చేశారు. జెఎన్‌టి యుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలకు బ్యాంకు ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా సైకిళ్లను తొక్కి ప్రారంభజంచారు. విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ..సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యాన్నిరక్షిం చుకో వడం శరీరాన్ని దృఢంగా ఉంచుకో వడంతోపాటు పొ ల్యూషన్‌ను నివారించ వచ్చునన్నారు. సైక్లింగ్ వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు అనేక రోగాలను తగ్గించుకోవచ్చునని పేర్కొన్నారు .రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం ఒక వ్యాయామం లాంటిదని మానసిక శక్తిని పెంపొంది స్తుంద న్నారు. యూనియన్ బ్యాంకు వారికి జెఎన్‌టియుఏ అన్ని విధాలా అందు బాటులో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అనంతపురం రీజనల్ హెడ్ జితేంద్ర కుమార్ మిశ్రా, డిప్యూటీ రీజనల్ హెడ్ శ్రీనివాస, సరోజ్‌ఠాకూర్, చీఫ్ మేనేజర్ శ్రీహరితోపాటు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో మహిళ మృతి



డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన షేక్ చాందిని

అనంతపురం జులై 11 ప్రభాతవార్త

డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతి శుక్రవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే, గార్లదిన్నె మండలం లోని కల్లూరు గ్రామంలో చోటుచేసు కుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలివి. బుక్కరాయసముద్రం మండలం పి కొత్తపల్లి గ్రామా నికి చెందిన షేక్ చాందినిని ఒకటిన్నర సంవత్సరము క్రితం కల్లూరు గ్రామానికి చెందిన షేక్ సాదిక్‌తో వివాహమై రెండు నెలల కుమారుడు ఉన్నాడు.ఈ నెల 6వ తేదీన ఆమెకు జ్వరం రావడంతో పామిడి ప్రభుత్వా సుపత్రిలో చూపించగా డెంగ్యూ జ్వరం అని తెలడంతో అనంతపురంలోని సవేరా ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం మరోసారి పరీక్ష నిర్వహించారు. డెంగ్యూగా నిర్ధార ణ కావడంతో అక్కడే రెండు రోజులపాటు చిక్సితలు అందించారు. అప్పటికీ జ్వరం తగ్గకపోగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెంది నట్టు వైద్యులు తెలిపారు. ఈమెకు భర్త, రెండు నెలల కుమా రుడు ఉన్నారు. మృతురాలు భర్త సాదిక్ కూలి పనిచేస్తూ కుటుంబాన్ని నెటుకొస్తున్నారు. భార్య మరణంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తన రెండు నెలల కుమారుడుకు తల్లి లేని లోటు ఎవరు తీరుస్తారని ఆవేదన వ్యక్తం చేయడం అందర్నీ కలిసి వేసింది

## జూనియర్ కళాశాల విద్యార్థులకు "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జులై 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పై శుక్రవారం త్రీటౌన్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా త్రీటౌన్ సిఐ శాంతిలాల్ మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండి సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్లరాదని సిఐ తెలియచేశారు.

## పి.యాలేరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా కృష్ణమోహన్ చౌదరి



కృష్ణమోహన్

ఆత్మకూరు జులై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా కూటమి ప్రభుత్వం కృష్ణమోహన్ చౌదరిని నియమించింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా సహకార సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎంపికకు సహరించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇన్‌ఛార్జ్ బాలాజీలకు కృతజ్ఞతలు తెలి యజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతులకు,మండల ప్రజలకు సమర్థవం తమైన సేవలు అందిస్తానన్నారు. మెంబర్లుగా కురుబ నారాయ ణప్ప,రాజా రమేష్‌లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.కొత్తగా ఎంపికైన అభ్యులకు పార్టీ కార్యకర్తలు రైతులు,నాయకులు అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసిపి విమర్శలు

## సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి సవిత



ప్రజలకు పథకాలు వివరిస్తున్న మంత్రి సవితమ్మ



శుద్ధ నీటి ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

పరిగి/హిందూపురం టౌన్ జులై 11 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే వైఎస్ఆర్సిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని బీసీ సంక్షే మ, ఆర్థిక వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి వస్త్ర పరిశ్రమ శాఖా మంత్రి సవితమ్మ అన్నారు. గురువారం పెనుకొండ నియోజక వర్గం పరిగి మండలం పి నరసాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొడిగేనహళ్లి పంచాయతీ బిందు నగర్ లో ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా నూతన శుద్ధ త్రాగునీటి కేంద్రానికి శంకు స్థాపన చేశారు.

అనంతరం మంత్రి సవితమ్మ మీడియాతో మాట్లా డు తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఇప్పటికే పిం ఛన్, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలి ండర్లతో పాటు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్ఆర్సిపి నాయకులకు నిద్ర రావడం లేదని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కూటమి ప్రభు త్వంపై ఏదో రకంగా బురద చెల్లాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని వైసీపీ నాయకులకు మరోసారి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలకు బీటీ రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు గోకులం షెడ్లు పూర్తి చేసామని త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని అదేవిధంగా ఆగస్టు మాసం లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ స్కీమ్ అందేలా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, యువ నాయకుడు మారుతి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను మాటల మనిషిని కాదు..పని చేసి చూపిస్తున్నా

## - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జులై 11 ప్రభాతవార్త

వైసిపి నాయకుల్లా తాను మాటల మనిషిని కాదని, పని చేసి చూపిస్తున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ఏడాది పాలనే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్‌లో పర్యటించారు. వినాయక దేవాలయం వద్ద నుండి ఇంటిం టికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మినారాయణలతో కలిసి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. తల్లికి వందనం, పింఛన్ల వంటి పథకాల మీద మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాలనీలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ జగన్‌రెడ్డి వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు అంచనాలు రెట్టింపు అయ్యాయన్నారు. వీటన్నింటినీ ఏడాది కాలంలోనే గాడిలో పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గతంలో రైతులకు ఇవ్వాల్సి న బకాయిలను కూడా పెండింగ్ పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ చెల్లింపులు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తే ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ నిధులు కేటాయించి మళ్లీ పూర్వ వైభవం తెచ్చారన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో వున్న డంపింగ్ యార్డ్ తరలింపుతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా నిర్మిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్లను నిర్మించామన్నారు. వైసిపి నాయకుల్లా మాటలు చెబుతూ కాలం గడిపే నాయకుల మేం కాదన్నారు. మా ట ఇచ్చామంటే అది చేసి చూపి స్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకుడు కృష్ణం రఘు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యద ర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మోద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పోరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు నెట్టెం బాల కృష్ణ, మారుతిప్రసాద్, జనార్దన్, రమాదేవి, తాటి మధు, శ్రీకాంత్, లక్ష్మి నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పుట్టపర్తి(కల్చరల్), జూలై 11, ప్రభాతవార్త

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నాయకులు అందించిన వినతి పత్రం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. మెగా పిటిఎం కార్యక్రమంలో భాగంగా కొత్తచెరువు విచ్చేసిన ముఖ్యమంత్రి కి పుట్టపర్తి విమానాశ్రయంలో ఏపీడబ్ల్యూజే నాయకులు కలుసుకొని జర్నలిస్టు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేసే విషయమై మంత్రులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టుల డిమాండ్లను ప్రస్తావిస్తూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణం, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు సత్వరం మంజూరు చేయాలన్నారు. గతంలో జర్నలిస్టులపై బనా యించిన అక్రమ కేసులను రద్దు చేయాలని, జర్నలిస్టులపై దాడులు పెరుగు తున్న తరుణంలో జర్నలిస్టుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో "జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీని" ఏర్పాటు చేయాలనీ కోరారు. అక్రిడేషన్ మంజూరు పై ఆంక్షలు ఎత్తివేసి ఎటువంటి జాప్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ సత్వరమే అక్రిడేషన్ కార్డులు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం పాటు (20 సంవత్సరాల పైబడ్డ) జర్నలిజం వృత్తిలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించి ఆదుకోవాలనీ, జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య భీమా కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పటిష్టంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టు ఆకస్మికం గా మృత్యువాత పడితే ఆ కుటుంబ భద్రత కోసం ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించడం తోపాటు, ఆ కుటుంబంలోని పిల్లల విద్యాభివృద్ధికై కార్పొరేట్ విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు. గతంలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే ప్రయాణం నందు 50 శాతం రాయితీతో రైల్వే పాసులు జారీ చేసేవారు. ఆ పథకాన్ని తిరిగి పునరుద్ధరించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులైన భార్య భర్తలకు బదిలీలకు వర్తించే విధంగా జర్నలిస్టుల జీవిత భాగస్వాములకు సహితం స్పౌజ్ అవకాశాన్ని కల్పించాల్సిందిగా కోరారు. జర్నలిస్టుల సమస్యలను సావధానంగా ఆలకించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తున్నది. దీంతో అధికారులు ఇప్పటికే పుట్టపర్తిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికై స్థల సేకరణ, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, ఐఏయూ కౌన్సిల్ మెంబర్ ఏ.శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు హరి, లతోపాటు సీనియర్ జర్నలిస్టులైన సాయికుమార్, కేశవ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మోహర్రం వేడుకలకు గవిమఠం ఏనుగు లక్ష్మి..!!

## - మనోభావాలు దెబ్బతినేలా ఎలా పంపుతారని మండిపడుతున్న భక్తులు

## - సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన మోహర్రం వేడుకల్లో ఏనుగు వీడియోలు





హైదరాబాద్ లో జరిగిన మోహర్రం వేడుకల్లో పాల్గొన్న గవిమఠం ఏనుగు లక్ష్మి దృశ్యాలు

ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త

ఉరవకొండ గవిమఠానికి చెందిన ఏనుగు లక్ష్మిను హైదరాబాద్ లో వారం రోజుల క్రితం జరిగిన మోహర్రం వేడుకలకు పంప డంపై మఠం భక్తులు మండి పడుతున్నారు. బ్రహ్మోత్సవాల అనంతరం మఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఉంటూ వస్తున్న కర్నాటక రాష్ట్రంలోని టుంకూరులోని శాఖా మఠంలోనే ఏనుగు లక్ష్మిను కూడా ఉంచుతున్న విషయం తెలిసి ందే. అయితే ఎంతో విశిష్టమై చరిత్ర కల్గిన గవిమఠ సంస్థానా నికి చెందిన ఏనుగు లక్ష్మిను అన్యమతస్థుల వెంట భక్తుల మనోభావాలు దెబ్బతినేలా అలా ఎలా మోహర్రం వేడుకలకు పంపుతారని ఇది హిందూవుల మనోభావాలను దెబ్బతీ యడమే అవుతుందని భక్తులు వాపోతున్నారు. శైవ మత ప్రచారం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ గవిమఠంను కరిబసవ రాజేంద్రస్వామి ప్రారంభించగా మఠం దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది. 1823 మధ్యకాలంలో మైసూరు మహారాజుకు అన్నం చూస్తే పురుగుల మాదిరిగా కనిపించే విధంగా బాధపడేవారని తీవ్ర మనోచింతనతో ఉన్న ఆయనను కరిబసవ రాజేంద్ర మహాస్వామి ఆ చింతనను దూరం చేయడంతో మైసూరు మహరాజు స్వయంగా స్వామి వారి కాలికి గండపెండేరం తొడిగి సత్కరించారు. మొలకాల్మూరు సమీపంలో బుడ్డనహళ్లి గ్రామాన్ని జాగీరుగా ఇచ్చి 30 మనువుల వెండితోపాటు ఒక గజరాజును దాని పోషనార్థం 30 ఎకరాల మాన్యాన్ని అందజేశారు. ఈనేపథ్యంలో కరిబసవస్వామి వారు శైవ మత ప్రచారంలో దేశ సంచారం చేస్తూ దాదాపు 770 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రాంతాల్లో శాఖా మఠాలను నెలకొ ల్పారు. ఆ తరువాత మఠానికి కర్నాటక ప్రభుత్వం నుండి 1991లో 1.5 లక్షల రూపాయలు డిపాజిట్‌చేసి ఏనుగు లక్ష్మిను అటవీశాఖ నిబంధ నలకు లోబడి కొనగోలు చేసినట్లు సమాచారం. అంతటి విశిష్టమైన చరిత్ర కల్గిన మఠం ఏనుగు లక్ష్మిను మోహర్రం వేడుకలకు ఎవరు పంపారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలోనే జరిగిందా లేక మరెవరైనా ప్రోత్సహించారా అన్న విషయమై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మఠం ఏనుగు లక్ష్మిను పండుగలకు బాడుగలకు పంపే పరిస్థితి రాకుండా లక్ష్మి పోషణకు మఠం నుండి నిధులు ఎందుకు కేటాయించరని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

# స్క్రీన్ అకాడమీ ద్వారా విస్తృత అవకాశాలు

అనంతపురం కల్చరల్, జులై 11 ప్రభాతవార్త

సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్షలేని కార్యక్రమం అయిన స్క్రీన్ అకాడమీని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్, స్క్రీన్ ప్రారంభించినట్లు ప్రకటించాయి. కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రెసుల్ పూకుట్టి, ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, భారతదేశంలోని అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పనిచేయనుంది. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్ర పాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్లను అందిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ స్క్రీన్ అకాడమీ డాట్ ఓఆర్జిని సందర్శించాలని కోరారు.

# నగరాభివృద్ధికి ఏడాదిలో ఒక్క జీవో అయినా తీసుకొచ్చారా

## - ప్రభుత్వ మెడలు వంచైనా హామీలను అమలు చేయిస్తాం - మోసానికి గ్యారెంటీ చంద్రబాబు

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో బ్యానర్‌ను నేతలతో కలిసి ఆవిష్కరిస్తున్న అనంత



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

అనంతపురం సిటీ, జులై 11 ప్రభాతవార్త

నగర అభివృద్ధికి ఏడాదిలో రూ.100 కోట్లు ఖర్చు చేశామని కూటమి ప్రజా ప్రతినిధి చెబుతున్నారని, 2024 జూన్ 12వ తేది నుంచి కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఒక్క జీఓ అయినా పనులకు సంబంధించి తీసుకొ చ్చారా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నిం చారు. నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావే శం నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రె డ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంతోపాటు పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి పాలనపై రీకాలింగ్ చంద్ర బాబు మేనిఫెస్టో కార్యక్రమంపై పార్టీ నేతలకు దిశ నిర్దేశం చేస్తూ కార్యక్ర మంపై రూపొందించిన స్కానర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలలో చంద్రబాబు అవకాశ వాది అని ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని, ప్రజలను ప్రతిసారి మోసం చేసి అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు చేయకుండా వంచిస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల ముందు సూప ర్‌సిక్స్ హామీలను ఇచ్చి ఏడాది గడుస్తున్న ఒక్క హామీని కూడా అమలు చేయక పోవడం వల్ల రూ.81వేల కోట్లు ప్రజలకు బకాయి పడ్డారన్నారు. వైసిపి ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వం మెడలు వంచి అయినా ఇచ్చిన హామీలను అమలు చేయిస్తుందని స్పష్టం చేశారు. గతంలో పార్టీలో జరిగిన పొరపాట్లు భవిష్యత్తులో జరగకుండా పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయ డంతోపాటు పార్టీకి ద్రోహం చేసిన వారిపై దృష్టి పెట్టిందన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, పార్టీకి ప్రజలకు వారధులు పార్టీ శ్రేణులేనని పేర్కొన్నారు. వైసిపి పోరాటాల వల్ల కొన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోం దన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రూ.1000 కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసి నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారిని పూర్తి చేయడమే కాకుండా 18 నెలల్లోనే టవర్‌క్లాక్ బ్రిడ్జిని సైతం పూర్తి చేశామని, గుత్తిరోడ్డుని నాలుగు వరుసల రహదారిగా తీర్చి దిద్దామన్నారు. వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నేడు ఏ ఒక్క అభివృద్ధి కనిపించడం లేదని, చేసిన పనులను చెప్పుకోవడం లో కొంత వెనుకబడ్డామని, వాస్తవాలను ప్రజలకు తెలియజేద్దామని, పార్టీ శ్రేణులకు సూచించారు. వైసిపి హయాంలో మంజూరైన పనులు ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులను నేడు చేపడుతూ మేమే వాటిని చేస్తున్నామని స్థానిక అధికార పార్టీ నేతలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు నేతలు ప్రసంగించారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యక్రమంలో హాజరయ్యారు.

# మహిళలంటే జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు గౌరవం లేదు... ఎమ్మెల్యే రాజు

## వైసీపీ నేతలు మహిళల వ్యక్తిత్వాన్ని అవమానించినా జగన్ నోరె మెదపడం లేదు.

## మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారికి మద్దతుగా జగన్‌నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి బేషరతుగా ప్రశాంతిరెడ్డికి క్షమాపణలు చెప్పాలి,ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జులై 11 ప్రభాతవార్త,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మొదలు వైసీపీ కార్యకర్తల వరకు మహిళలంటే గౌరవం లేకుండా, మహిళలను కించపర్చడం, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడడం ఆనవాయితీగా మారిపోయిందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మండి పడ్డారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ:అసెంబ్లీ వేదికగా మహిళలను అవమానపర్చినా, బ్లూ మీడియా డిబేట్ లో రాజధాని అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చుతూ మాట్లాడి మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసినా మాజీ కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మహిళల గురించి అత్యంత జుగుప్సాకరంగా వ్యాఖ్యలు చేసినా జగన్మోహన్ రెడ్డి ఏనాడూ ఖండించలేదని నోరు మెదప లేదని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల హైదరాబాద్ లో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని. తన ఫోన్ సంభాషణను జగన్మోహన్ రెడ్డి విన్నారని చెప్పారు. ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి లేదు. అన్నారు.

ఇంతకంటే దిగజారిపోయిన వ్యక్తిని ఎక్కడా చూడ లేదన్నారు,వైసీపీ సోషల్ మీడియాలో షర్మిలపై అసభ్యకరమైన పదజాలంతో అవమానించేలా పోస్టులు పెడితే జగన్ కనీసం నోరుమెద పలేదంటే జగన్ వ్యక్తిత్వం ఏంటో అర్థం చేసుకోవచ్చు. మహిళలంటే జగన్మోహన్ రెడ్డి ఎంత చిన్నచూపో ఈ విషయాలను బట్టి అర్థం చేసుకోవచ్చుఅన్నారు. తాజాగా కొవ్వూరు మాజీ శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురించి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రపంచం మొత్తం చూసింది. అత్యంత నీచమైన, జుగు ప్సాకరమైన భాషలో మహిళలు తలదించుకునేలా ప్రసన్నకుమార్ రెడ్డి మా ట్లాడాడు. విధివశాత్తు ప్రశాంతిరెడ్డి రెండవ వివాహం చేసుకోవాల్సి న పరిస్థితి వచ్చినప్పుడు, నెల్లూరుజిల్లాలో అత్యంత మంచిమనస్సు ఉన్న, పేరుప్రఖ్యా తులు ఉన్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వివాహం చేసుకుంది. ఇలాంటి కుటుంబా నికి చెందిన ప్రశాంతిరెడ్డి అవమానించేలా, కించపరిచేలా తన పార్టీ నాయ కుడు మాట్లాడితే కనీసం జగన్ స్పందించలేదంటే మహిళల పట్ల వారి గౌరవంపట్ల ఏమాత్రం గౌరవం లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. మహిళలను కించ పరిచేలా మాట్లాడిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించే పరి స్థితి లేదన్నారు. సమాజంలో తలదించుకునేలా అసహ్యించుకునేలా మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డిలో పశ్చాత్తాపం లేకపోగా తన వ్యాఖ్యలను సమర్థించుకోవడం తన అహంకారానికి నిదర్శనం అన్నారు. గతంలో అధికారం ఉందనే ఉద్దేశంతో మహిళలను కించపరిచారు గనుకనే వైసీపీని 11స్థానాలకు ప్రజలు, మహిళలు పరిమితం చేశారు. తత్వం బోధపడకపోగా, అదేవిధంగా మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడడం అత్యంత దుర్మార్గం. గత పాలనలో మాజీ మంత్రి రోజా చీర, గాజులు పంపిస్తానని మాట్లాడారు, వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మేము ఏమీ గాజులు తొడు క్కుని కూర్చోలేదు అని మాట్లాడారు, వైసీపీకి ఇదొక అలవాటుగా మారిపో యిందన్నారు.మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్న ఈ కాలంలో వారిని ప్రోత్స హించాల్సిందిపోయి, అవమానిం చేలా మాట్లాడడం దుర్మార్గం. తాజా గా మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగుల ద్వారా మహిళల గౌరవాన్ని పెం చేలా చర్యలు తీసుకుంటుంటే, జగన్మోహన్ రెడ్డి మాత్రం మహిళలను కించప రిచేలా మాట్లాడడం దుర్మార్గం. సొంత తల్లి, చెల్లిని తన పార్టీవాళ్లే కించపరి చేలా, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడితే స్పందించని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళల గౌరవాన్ని ఎలా కాపాడతాడు, గతంలో ఎలా వ్యవహరించాడో తెలిసిపోయింది. వైసీపీ పాలనలోనే రాజకీ యాల్లో, బహిరంగ సభల్లో జుగుప్సాకరమైన వ్యాఖ్యల పరంపరను తీసుకొ చ్చారు. ఎవరు ఎన్ని ముందస్తు బెయిల్స్ తీసుకున్నా, అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా సరే చట్టం తీసుకునే చర్యలకు తలొగ్గక తప్పదు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు.

# దేవాలయ భూములను పరిరక్షించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జులై 11 ప్రభాతవార్త

జిల్లాలో దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్‌ను జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,903 ఎకరాల వరకు దేవాలయ భూములు ఆక్రమణలకు గురి కావడం జరిగిందని, వాటిని ఆక్రమణల నుండి తొలగించి పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దేవాదాయ శాఖ భూములు ఎన్ని ఉన్నాయి, అవి సాగులో ఉన్నాయా లేదా, ఎంత భూమి సాగులో ఉంది అనేది చూసుకొని, అన్ని భూ ములను సాగులోకి తీసుకురావాలన్నారు.

దేవాలయాల భూములనుండే దేవాల యానికి ధూప, దీప, నైవేద్యానికి అవసరమైన నిధులు సమకూరడం జరుగుతుందన్నారు. దేవాలయాల భూములను మండల ఇన్‌చార్జ్‌ల ద్వారా కౌలు కు ఇచ్చేలా చూసి వాటిని సాగులోకి తీసుకురావాలని, భూములను సాగు చేసే కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. అన్ని దేవాలయాల భూములను లీజుకి ఇచ్చేలా చూడాలని, అందులో నెలకొన్న సమస్య లను తమ దృష్టికి తీసుకురా వాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ తిరుమలరెడ్డి, డిఆర్‌ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనా యుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజు ద్దీన్, ఎండోమెంట్ గుంతకల్లు ఇఒ మఠం మల్లికార్జున, కసాపురం ఏఇఒ, ఇఒలు, ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ కమీషనర్లు, తహశీ ల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఘనంగా ఏపీపీటీటిడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గేట్ మీటింగ్లో మాట్లాడుతున్న నాయకులు



సంబరాలు జరుపుకుంటున్న కార్మికులు

అనంతపురం జులై 11 ప్రభాతవార్త

ఘనంగా ఏపీపీటీటిడి ఎంప్లాయిస్ యూనియన్ 74 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక డిపో ఆవరణంలో శుక్రవారం ఆ యూని యన్ నాయకులు, సభ్యులు గేట్ మీటింగ్ నిర్వహించి కేక్ కట్ చేసుకుని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా నాయకులు డిపో నాయకులు మాట్లా డుతూ యూనియన్ 1952 సంవత్సరంలో ఆవిర్భవించి సంస్థ నందు ఎన్నో ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలు కార్మికులకు వీక్లీ ఆఫ్‌తో మొద లుకొని ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కార్యక్రమాలు సాధించి ందని 2013 పేస్కెల్ నందు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్కే దక్కిందన్నారు. ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వా త ప్రభుత్వానికి సంబంధించిన, కార్మికులకు రావలసిన ఏ ఏ స్ ఇంక్రిమెం ట్లు,, ఈ హెచ్ స్ నందు మెరుగైన వైద్యం కొరకు ఇప్పటివరకు పోరాటా లు చేస్తూనే ఉంది. అందులో భాగంగానే జూలై 4,5 తారీకుల్లో రాష్ట్రంలోని 129 డిపోలలో ధర్నాలు జరిపించి ప్రభుత్వంలో ఒక కదలికను తెప్పించిన యూనియన్ ఎంప్లాయి యూనియన్.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జిల్లా కార్యదర్శి పి. స్.ఖాన్, జిల్లా జోనల్ కమిటీ మెంబర్ సి వి పి ఓబులరత్నం, జిల్లా చీఫ్ అడ్వైజర్ కె. కొండయ్య, జోనల్ నాయకులు జి.మల్లికార్జున, జోనల్ నాయ కులు ళి. విశ్వనాథ్ రెడ్డి,జిల్లా నాయకులు పి ఎస్ ఏ.ఖాన్, డిపో అధ్యక్ష, కార్య దర్శులు ఎస్ హెచ్ ర్.ఖాన్, బి.సోమశేఖర్ రెడ్డి, డిపో ట్రెజరర్, వై సి ఎస్ .రెడ్డి, గ్యారెజి, డిపో నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లూరులో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎంపి అంబికా



గ్రామ ప్రజలతో సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే

గార్లదిన్నె జూలై 11ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో శుక్రవారం సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అనంత పురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీ నారాయణ, శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యలు మాట్లాడుతూ తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాల్ని వివరించారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలని నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ముఖ్యంగా తల్లికి వందనం కార్యక్రమం లో నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తున్నారని, చదివించే ప్రతి తల్లికి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదువు కోసం ఆర్థిక సహాయం చేస్తారని, ఇక్కడ మహిళల కోసం త్వరలో ఉచిత బస్సు ఏర్పాటు చేస్తున్నా రని, ఎస్సీ ఎస్టీకి వంద శాతం డ్రిప్పు ఇరిగేషన్ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అన్ని రకాల పెన్షన్లు అందజేస్తున్నదని, మహిళలకు దీపం కింద మూడు సిలిండర్లు అందజేస్తున్నామని, విద్యా వ్యవస్థలో విద్యార్థులకు అన్ని రకాల వస్తువులను ఉచితంగా అందజే స్తున్నానని, ఎంపీ అంబికా ఫౌండేషన్ ద్వారా డిగ్రీ చదివిన విద్యార్థులకు పెద్ద ఎత్తున జాబ్ మేళా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, శ్రీనివాసరెడ్డి, శ్రీ చంద్రశేఖర్ నాయుడు, శ్రీ ఇల్లూరు రామాంజ నేయులు, ఇల్లూరు సుంక, శ్రీ తిరుమలేష్, శ్రీరాము, శ్రీ గుర్రం శ్రీనివాసు, బొగ్గుల వెంకటేష్, శ్రీ స్వాముల రాజన్న, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ 3300 కోట్లతో చిక్క జాజూర్ బళ్ళారి రైల్వే డబ్లింగ్ పనులు

## - కేంద్ర రైల్వే శాఖసహాయ మంత్రి వి. సోమన్న

బళ్లారి, జూలై 11 (ప్రభాతవార్త): చిక్క జాజూర్ బళ్ళారి రైల్వే డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం 3300 కోట్లు కేటాయించిందని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్న తెలిపారు. బళ్లారి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వే శాఖలో విప్లవాత్మకమైన అభివృద్ధి జరిగింది. తాను రైల్వే సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తక్కువ వ్యవధిలో కర్ణాటక రాష్ట్రం తో పాటు అనేక చోట్ల హెచ్ స్థాయిలో రైళ్ళను మంజూరు చేసినట్లు చెప్పారు. నరేంద్ర మోడీ ఆకాంక్షం మేరకు రైల్వే శాఖలో అనేక రైల్వే యోజనలు జారీలోకి తీసుకురావడం జరిగింది. 10 వందే భారత్ రైళ్లు నడుపుతున్నట్లు ఈ సంఖ్య మరింత పెంచుతున్నట్లు తెలిపిన ఆయన స్లీపర్ వందే భారత్ రైళ్లు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. యూపీఏ ప్రభుత్వంలో అమలుకు నోచుకోని అన్ని రైల్వే ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేస్తున్నట్లు యూపీఏ ప్రభుత్వంలో కేవలం 3300 అండర్, ఫ్లై ఓవర్ వంతెనలను నిర్మించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 6600 కు పైగా రైల్వే బ్రిడ్జిలు నిర్మించి జాతికి అంకితం చేశామన్నారు. దీనివల్ల అనేక రైల్వే సమస్యలకు పరిష్కారం దొరికింది. నేడు చిక్క మగలూరు, తిరుపతి నూతన రైలు సంచారం ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో మరో నాలుగు కొత్త రైళ్లను మూడోసారి మోదీ ప్రధాని అయ్యాక రాష్ట్రం లోని అనేక రైల్వే యోజనలు పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. బళ్లారి చుట్టూ 40 కిలోమీటర్ల పరిధిలో రైల్వే లెవెల్ క్రాసింగ్లు లేకుండా అన్నిచోట్ల ఎల్ ఓ బి, ఆర్ఓబి లను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు త్వరలో దీనిపై తాను ఆదేశాలు జారీ చేసి సర్వే చేసేం దుకు సూచన చేస్తామని తెలిపారు. రైల్వే ఆధునీకరణ పనులు చురుకుగా జరుగుతు న్నాయి సమస్యలు ఉన్నచోట దృష్టి సారించి వాటిని చెక్క దిద్దుతామని రైల్వే మంత్రి సోమన్న చెప్పారు. ఈ సందర్భంలో బళ్లారి రైల్వే స్టేషన్ అధికారులు, స్థానిక బిజెపి నాయకుడు, మాజీ మంత్రి బి శ్రీరాములు పాల్గొన్నారు



# రసవత్తంగా జరిగిన బళ్లారి కేఎంఎఫ్ ఎన్నికలు

## - 12 మంది డైరెక్టర్ల గెలుపు - అభిమానులు, మద్దతుదారుల సంబరాలు

బళ్లారి, జూలై10, ప్రభాతవార్త; రాయచూరు, బళ్లారి, కొప్పల్, విజయనగర జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల 12 మంది డైరెక్టర్ల పదవులకు గురువారం రాబకోవి పాల సంఘం కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారి ప్రమోద్ కొత్త సభ్యులకు ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారు. కొప్పల్ జిల్లాలో కృష్ణారెడ్డి మహిళా క్షేత్రం నుంచి 106 ఓట్లతో ఎన్నికయాయరు. కుకనూరినా కమలవ 92 ఓట్లు, మంజునాథ్ 94, ఎన్.సత్యనారాయణ 3 ఓట్లు పొందారు. రాయచూరు జిల్లాలో బి.ప్రవీణ్‌కుమార్ 31 ఓట్లు అమరగుండప్ప 31 ఓట్లు, భీమనగౌడ 24 ఓట్లు, మహిళా క్షేత్రం నుంచి ఎన్.సీతారామలక్ష్మి 28 ఓట్లతో ఎన్నికయ్యారు. ఉమ్మడి బళ్లారి జిలాల నుంచి ఎల్.బీ.పి.భీమానాయక్‌కు 183 ఓట్లు, హెచ్.రబసిద్ధప్పకు 165 ఓట్లు, అయిగోలు చిదానందకు 159 ఓట్లు, రత్నమ్మ హెచ్.కు 147 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి ప్రమోద్ అధికారికంగా ప్రకటించి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఫలితాలు ప్రకటించగానే నగరంలోని రాయచూరు, బళ్లారి, కొప్పల్, విజయనగర (రాబకోవి), మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) కార్యాలయం సమీపంలోని శ్రీ కనకదాస సర్కిల్ సమీపంలో గుమిగూడి భారీ సంఖ్యలో అభ్యర్థుల మద్దతుదారులు, అభిమానులు టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసున్నారు.

- హైడ్రామా....నగరంలోని రాబకోవి మిల్క్ ఫెడరేషన్ కార్యాలయంలో ఉదయం నిర్ణీత సమయానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యింది. మధ్యాహ్నం తర్వాత ఎన్నికల ప్రక్రియ ఉధృతంగా జరిగింది. మాజీ కేఎంఫ్ అధ్యక్షులు భీమానాయక్ నాయకత్వంలో ఓటర్లు మధ్యాహ్నం 6 నుంచి 7 ప్రయివేట్ బస్సులతో సహా వివిధ వాహనాలలో కార్యాలయంవైపు నడిచి క్యూలో నిలబడి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సమయంలో కార్యాలయ సమీపంలోని శ్రీ కనకదాస సర్కిల్ సమీపంలో హైడ్రామా జరిగింది. బస్సు దిగిన ఓటర్లు బస్సు దిగగానే సంఘటన స్థలంలో ఉన్న కొంతమంది అణచివేతకు ఓటు వేయకండి, దారుణాలు జరుగుతున్నాయి, పేదలను చూడండి, పేదలకు ఓటు వేయండి, రైతుల కోసం పనిచేసే వారికే మద్దతు ఇవ్వండి అని నినాదాలు చేశారు. సంఘటన స్థలంలో ఉన్న భీమానాయక్ ఇవేవీ పరిగణలోకి తీసుకోకుండా తన మద్దతుదారులను పోలింగ్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హామీ పథకం అమలు కమిటీ యల్బుర్గా తాలూకా అధ్యక్షుడు సుధీర్ కొర్లహల్లి, కుక్నూర్ పట్టణ పంచాయతీ సభ్యుడు గగన్ నోటగర్, గవరాల గ్రామ పంచాయతీ సభ్యుడు మహేష్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి శరణప్ప గంజి, నాయకులు మల్లికార్జున్ జక్లి కొత్త సభ్యుడు కమలవను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మాజీ కేంఎఫ్ అధ్యక్షుడు భీమనాయక్, అతని కొత్త సభ్యులు సర్టిఫికెట్లు అందుకున్నారు.



కేఎంఎఫ్ నూతన డైరెక్టర్ల బృందం

# పాఠశాలకు ప్రహరీ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించండి

## - అధికారులను కోరిన విద్యార్థుల తల్లిదండ్రులు





పాఠశాలకు ప్రహరీగోడలేని దృశ్యం

అమడగూరు, జూలై 11 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. వివరాలు ఇలా వున్నాయి. అమడగూరు బస్టాండ్ పక్కనే జెడ్‌పిహెచ్ పాఠశాల వుంది. అనునిత్యం అమడగూరు బస్టాండ్ మీదుగా బిల్లూరు, బాగేపల్లి, ఒడిసి, కదిరి, కొట్టువారిపల్లి, తనకల్లు తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు పాఠశాల ముందు నుండే వెళుతుంటాయి. అంతేకాకుండా పాఠశాల ముందు వున్న రహదారి ప్రధాన రహదారి కావడంతో అనునిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. అయితే పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో విద్యార్థులు ఆదమరిచి రహదారిపైకి వస్తే ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదు. అదేవిధంగా విరామ సమయంలో విద్యార్థులు ఆటలు అడుతూ పొరపాటున రహదారిపైకి వస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం వుంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడను ఏర్పాటు చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



అసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

ఓబుళదేవరచెరువు, జూలై 11, ప్రభాతవార్త : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పిరోజ్ బేగం శుక్రవారం పరిశీలించారు. ఇటీవల ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అసుప్రతిని తనిఖీ చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. అప్పట్లో డాక్టర్లు, స్థానికులు అసుపత్రి భవనం శిథిలావస్థలో ఉందని కొత్త భవననిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పందించి డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు అధికారులను అసుపత్రి భవనం తనిఖీకీ చేయాలని ఆదేశించారు. ఓడిసి పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డి సిఎం చంద్రబాబును కోరిన నేపథ్యంలో తనిఖీ చేశామన్నారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ అసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకున్న విషయం డాక్టర్లు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. భవనం పైపెచ్చులు ఊడి కడ్డీలు దర్శనం ఇస్తున్నాయన్నారు. అసుపత్రి భవనం యొక్క స్థితిగతులపై ఉన్నతాధికారులకు నివేదికలు అందిచేస్తామన్నారు. నెలలో రెండు సార్లు పాఠశాలలు, వసతిగృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. క్రమం తప్పకుండా మీజిల్స్, టీకాలు అందించాలని డాక్టర్లును ఇతర సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో డాక్టర్లు భానుప్రకాష్, కమల్‌రోహిత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# టిబి వ్యాధి గ్రస్తులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ

## - తరిమెల వైద్యాధికారి శంకర్ నాయక్



ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేస్తున్న దృశ్యం



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున సప్తగిరి ఉద్యోగులు, వైద్య సిబ్బంది

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరులో ఉన్న సప్తగిరి క్యాంపర్ యాజమాన్యం శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న టిబి వ్యాధి గ్రస్తులకు మంచి పోషక విలువలు కలిగిన ఫుడ్ బాస్కెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి క్యాంపర్ వైస్ ప్రెసిడెంట్ యుఎండి అనిఫ్, మేనేజర్ భాస్కర్‌రెడ్డి, తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్, వైద్య సిబ్బంది, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. క్యాంపర్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# షిరిడీలో రికార్డు స్థాయి అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం జులై 11 ప్రభాతవార్త

గ్తురు పౌర్ణమి పురస్కరించుకొని శిరిడి సాయి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో షిరిడి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం రికార్డు స్థాయిలో జరిగింది సుమారు నాలుగు రోజులు పాటు జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో లక్షల మంది పైగా భక్తులు భోజనం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు గత 14 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని ఈ కార్యక్రమానికి చేయూతనందించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు

# సిపిఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయండి

కదిరి, జులై 11 ప్రభాతవార్త

ఈ నెల 27, 28 తేదీల్లో కదిరి పట్టణంలో జరగనున్న సిపిఎం మహా సభలను విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జివిఎల్.నరసింహులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా మహా సభలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జివిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై రాష్ట్ర అభివృద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థంగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహా సభల్లో ప్రతి ఒక్కరు పాల్గొని సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడిందన్నారు. కార్మికులు చేపట్టిన అన్ని పోరాటాలకు సిపిఎం అండగానిలిచిందని, రైతులకు పంట నష్ట పరిహారం, భీమా, వ్యవసాయ కూలీల సమస్యలు, సామాజిక సమస్యల మీద సిపిఎం అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ మహా సభల్లో రైతులు కార్మికుల, ఉద్యోగుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళికలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబ్జాన్, సాంబశివ, జగన్‌మోహన్, ముస్తక్, రామ్మోహన్, రఫి, సుధాకర్‌రెడడ్డి, ఆంజినేయులు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురంలో సుపరిపాలనలో తొలి అడుగు

## - పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, జూలై 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏర్పాటై ఏడాది పూర్త యిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ, మంచి పరిపాల నను ప్రజలకు అందించే క్రమంలో "సుపరిపాలలో తొలి అడుగు ప్రజల వద్దకు ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో శ్రీనివాస పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రయాణికులకు శుభవార్త

## వెన్నెల స్లీపర్ 20, ఇంద్ర బస్సులకు 15 శాతం తగ్గింపు

అనంతపురం సప్తగిరి సర్కిల్ జూలై 11 ప్రభాతవార్త

అనంతపురం నుండి విజయవాడ వెళ్ళు ఇంద్ర బస్సుకు ,అనంతపురం నుండి చెన్నై వెళ్ళు ఇంద్ర బస్సుకు, అనంతపురం నుండి తిరుపతి వెళ్ళు ఇంద్ర బస్సుకు మరియు తాడిపత్రి నుండి హైదరాబాద్ వెళ్ళు వెన్నెల స్లీపర్ బస్సులకు జూలై నెలలో 20 వెన్నెల సర్వీస్ కు మరియు ఇంద్ర బస్సులకు 15 ఛార్జీలు తగ్గించినట్లు రీజినల్ మేనేజర్ శ్రీ సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు . ఈ ఛార్జీల తగ్గింపు జూలై నెల 31 వ తేదీ వరకు వర్తించునును. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ ప్రకటన లో తెలియచేశారు.అదే విధంగా ఈ అవకాశం తిరుగు ప్రయాణం లో హైదరాబాద్, విజయవాడ చెన్నై మరియు తిరుపతి లో కూడా వర్తిస్తుందని రీజినల్ మేనేజర్ శ్రీ సుమంత్ ఆర్ ఆదోని తెలియ చేశారు. తాడిపత్రి నుండి హైదరాబాదు వెళ్లడానికి 11 05 ఉండగా ప్రస్తుతం 884 ఇస్తే సరిపోతుందని రీజనల్ మేనేజర్ ఆర్ సుమంత్ ఆదోని చెప్పారు. అలాగే అనంతపురం తాడపత్రి నుండి బయలుదేరుతున్న ఇంద్ర బస్సులకు ఈ చార్జీలు తగ్గింపు వర్తిస్తుందని ఆయన అన్నారు. ఇది ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# సజావుగా ఉపాధి హామీ పథకం ప్రజావేదిక సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడి

ఓబుళదేవరచెరువు, జూలై 11, ప్రభాతవార్త : స్థానిక ఎస్సీ బాలుర సమీకృత భవనం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం సజావుగా సాగింది. డ్వామా పీడి విజయేంద్ర ప్రసాద్, అంబుడ్స్‌మెన్ వెంకటశివారెడ్డి, ఎంపిడిఓ శివరామ్‌ప్రసాద్‌రెడ్డి, ఏపిడి జ్యోతి, స్టేట్ టీం లీడర్ లోకేష్‌రెడ్డి, ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను, రీసోర్స్ పర్సన్ నీలకంఠ, విజిలెన్స్ సెక్షన్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ నాగేశ్వరరావుల సమక్షంలో 2024-25 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో చేసిన పనుల వివరాలు సమావేశంలో చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం, పంచాయితీ రాజ్ శాఖలకు సంబంధించి 1740 వివిధ పనులు నిర్వహించామని, ఇందులో వేతనాల ఖర్చు రూ 76398 755 కోట్లు, మోటీరియల్ ఖర్చు రూ 40812219 కోట్లుతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వీటికి సంబంధిన కొన్ని పనుల్లో కొలతల్లో తేడాలు, జరిగిన పనులు నాణ్యతలోపించడంతో రూ 107040 లక్షలు రికవరీకి ఆదేశించినట్లు పీడి విజయేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ఏపిఓ మంజుల, సుధాకర్, ఈసీ షెక్షావలి, టిఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పంచాయితీ పురోగతి పై సమావేశం...



సమావేశంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు..

కూడేరు, జులై 11 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి శిక్షణ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పంచాయతీల అభివృద్ధిపై తొమ్మిది సూచనలు గ్రామ పంచాయతీలు స్వతహాగా పరిపాలించుటకు కావలసిన వనరులు ఏర్పాటు చేసుకోవడం, గ్రామపంచాయతీల పరిశుభ్రత పచ్చదనం ఇంకా గ్రామపంచాయతీ అభివృద్ధి కావలసిన విషయంలన్నీ చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుళాయి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# యువకుడు దారుణ హత్య

కదిరి, జులై 11 ప్రభాతవార్త

కదిరిరల్ మండలంలోని బండవాళ్ల పల్లికి చెందిన నవన్ (35) గ్రామ శివారులో దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెల్లవారు జామున నవీన్ బహిర్భూమికి వెళ్లారని, గుర్తు తెలియని వ్యక్తులు అతని కళ్లల్లో కారం చల్లి, కత్తులతో పొడిచి హత్య చేశారన్నారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# చౌడేశ్వరికాలనీలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

యాడికి, జూలై 11 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మి త్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు "సుపరి పాలనలో తొలి అడుగు" కా ర్యక్రమం నిర్వహించారు. ఇం దులో భాగంగా మండల కేంద్రంలోని 83, 85 బూత్‌ల పరిధిలో యాడికి పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణా ధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, బిసి సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, జె.సి అభిమానులు విశ్వనాథ్, టిడిపి నాయకులు గుండా నారాయణస్వామి, మాయకుంట్ల నారాయణస్వామి, కూనా వెంకటస్వామి, నంద్యాల రంగ స్వామి, వంకం రాజు, వీరేష్, సింహాల వీరాంజనేయులు, దేవరాజు, లక్ష్మీనారాయణ, పల్లా ఆంజనేయులు, సింహాల భాస్కర్, ముస్టూరు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, జూలై 11 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో శుక్రవారం అన్నదానం చేశారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన వారు యూట్యూబ్, ఫేస్‌బుక్ ద్వారా అగాపే ఆశ్రమం గురించి తెలుసుకొని ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయాలన్న ఆశతో యాడికి మండలానికి వచ్చి ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలోని వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లారెన్స్, పాస్టర్ జాన్‌రవి, పాస్టర్ సీమోను, పాస్టర్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రోటోకాల్ పాటించని ఎంఇఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

## - మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమలమ్మ



మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమలమ్మ

తాడిపత్రిటౌన్, జూలై 11 ప్రభాతవార్త

మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఆహ్వానించకపోవడంపై తాడిపత్రి ఎంఇఓ నాగరాజుపై జిల్లా కలెక్టర్, మాల కార్పొరేషన్ చైర్మన్లకు ఫిర్యాదు చేస్తున్నట్లు మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు డైరెక్టర్ స్థాయిలో వున్న వ్యక్తులను కూడా ఆహ్వానించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనిపై ఎంఇఓను ఫోన్‌లో సంప్రదించగా మొక్కల పంపిణీ కార్యక్రమంలో వుండి మర్చిపోయానని చెప్పడం విడ్డూరంగా వుందని మండల విద్యాశాఖ అధికారే కనీస ప్రోటోకాల్ ను పాటించలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆమె పేర్కొన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయక మంత్రిని కలిసిన పృథ్వినాథ్‌రెడ్డి



కేంద్ర సహాయక మంత్రిని సన్మానిస్తున్న గజ్జల పృథ్వినాథ్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 11 ప్రభాతవార్త

కేంద్ర హోం శాఖ సహా యక మంత్రి బండి సంజ య్‌ని తిరుమలలో తాడిపత్రి పట్టణానికి చెందిన బిజెవైఎం సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ గజ్జల పృథ్వినాథ్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. మంత్రి జన్మదినం సందర్భంగా శ్రీవారి దర్శనానికి తిరుమలకు చేరుకోగా టిటిడి బోర్డు కమిటీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, గజ్జల పృథ్వినాథ్‌రెడ్డిలు మంత్రిని కలసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు పృథ్వినాథ్‌రెడ్డి తెలిపారు.

# ఎమ్మార్పిఎస్ మండల మహిళా కమిటీ ఎంపిక..



నూతన ఎమ్మార్పిఎస్ మండల మహిళా కమిటీ

కూడేరు, జులై 11 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ అనుబంధం సంఘాలు ఎంఆర్పిఎస్ మహిళ మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతపురం జిల్లా ఇన్చార్జ్ చిన్న సుబ్బరావు ఆదేశాలమేరకు కూడేరు మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మహిళ మండల కార్యవర్గ సమావేశంనకు ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మండల కమిటీని ఎంపిక చేశారు. మహిళా మండల అధ్యక్షురాలుగా బళ్ళారి లక్ష్మిదేవి, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు ఈశ్వరమ్మ, మహిళా కార్యవర్గ సభ్యులుగా వెంకటలక్ష్మమ్మ, శివమ్మ, నాగలక్ష్మి, వన్నూరక్క, రాజమ్మ, లక్ష్మిదేవి, చిన్న తిప్పమ్మ, రామాంజనమ్మ తదితరులను మండల కమిటీలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహిళలతో పాటు ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు పాల ఈశ్వరయ్య, ఆంజనేయులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 11-07-2025 PM 11:20 Page 1



# పంచాయితీ పురోగతి సూచిక పై కార్యక్రమం



ఆర్‌జిఎస్‌ఏ యాన్యువల్ యాక్షన్ పై శిక్షణ ఇస్తున్న డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి

**వజ్రకరూర్ జూలై 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్త్రీశక్తిభవన్‌లో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు డిజిటల్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఏఎన్ఎం లకు డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీల పురోగతి సూచిక అసమానతలు గుర్తించడంలోనూ ,అభివృద్ధి లక్షలు సాధించడంలో, గ్రామీణ వర్గాల పూర్తి శ్రేయస్సు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, లక్ష్యాలను రూపొందించడానికి సహాయపడుతుంద న్నారు. భారతదేశ జనాభాలో 68 శాతం మంది ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారన్నారు. 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు పంచాయతీరాజ్ సంస్థల సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించడానికి, పంచాయతీల పనితీరును పర్యవేక్షించడానికి,పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ పంచాయతీ ప్రగతి సూచికను రూపొందించిందన్నారు. పంచాయతీల పురోగతిని అంచనా వేయడానికి పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు, ఆరోగ్యకరమైన, బాలిక స్నేహపూర్వక ,నీటి సమృద్ధి, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధి, మోలిక సదుపాయాలు, సామాజిక న్యాయము,సామాజిక భద్రత, సుపరిపాలన,మహిళ స్నేహపూరిత అంశాలను పరిగణలోనికి తీసుకుంటార న్నారు. పై తొమ్మిది అంశాలను పరిగణలోనికి తీసుకొని గ్రామీణ అభివృద్ధి నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 తిమ్మప్ప, హౌసింగ్ ఏఈ చిన్నారెడ్డి, మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గురు పూర్ణిమ వేడుకలు..

**ధర్మవరం రూరల్ జూలై 11 ప్రభాతవార్త**



పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో వెలసిన షిరిడి సాయిబాబా దేవాలయంలో గత రెండు రోజులు పాటు షిరిడి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగ య్య, ఉప కార్యదర్శి నాయుడు ,కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఉదయం బాబాకు ప్రత్యేక పూజలను, కాకడహారతి, అభిషేకము,లక్ష కుసుమ ర్చన, ధూప్‌హారతి, సేజారతి కార్యక్రమాలను అర్చకుల నిర్వహించారు. అనంతరం భక్తాదులు అన్నదానకార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈ ఏడాది దేవాలయంలో నూతనంగా నిర్మించిన శివాలయం ఆంజనేయ స్వామి వార్లను గురు పౌర్ణమి సందర్భం గా దర్శించుకునేందుకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఎంఈఓ ఎర్రిస్వామి చేతుల మీదుగాఉపాధ్యాయులకు సన్మానం

**వజ్రకరూర్ జూలై 11 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండలంలోని చిన్న హోతూరు, వజ్రకరూరు పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయ సిబ్బంది సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఎర్రి స్వామి హాజరయ్యారు. ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు. పనిచేసిన ప్రతిచోట తమదంటూ ప్రత్యేకతను చాటుకోని స్థానికుల గుండెల్లో నిలిచిపోవాలని ఆయన సూచించారు. సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన వజ్రకరూరు గ్రామ సర్పంచ్ మోనాలిసా ఢిల్లీలో జరిగిన మహిళా ప్రతినిధి శిక్షణా కార్యక్రమానికి వెళ్లి, శిక్షణ కార్యక్రమంలో వివిధ అంశాలను ప్రతిపని కనబరిచినందుకు బెస్ట్ పెర్ఫార్మెన్సర్ అవార్డును అందుకున్నందుకుగాను పాఠశాల ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, ఎంఈఓ లు ఆమెను సన్మానించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**వజ్రకరూరు జూలై 11 ప్రభాతవార్త**



ప్రపంచ జనాభా దినోత్సవం వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న వైద్య సిబ్బంది

మండల కేంద్రం లోని స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంను శుక్రవా రం జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం మేనేజర్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను, వార్డులను పరిశీలించారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ ప్రారంభించారు. హాస్పిటల్ లో ఉన్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత పరిశీలించి సిబ్బందిని ప్రశంసించారు.అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు పై అధికారులకుపలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్ సుశీలమ్మ, నాగ శంకర్, జూనియర్ అసిస్టెంట్ మోనిక, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ జనాభా దినోత్సవంపై ర్యాలీ

**అగళి, జులై 11 ప్రభాతవార్త**

అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా అగళి డాక్టర్లు శివానంద, చిదానందతోపాటు నర్సులు జయమ్మ, మంజుళ, భూషణ్‌నాయక్, ఆశావర్కర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఒక బిడ్డ ముద్దు అన్న నినాదం ఉందని, ఇప్పుడు రెండు బిడ్డలు ముద్దు అన్న నినాదంతో ప్రభుత్వాలు ఉన్నాయని, బిడ్డలను ఎక్కువ మందిని కనాలని ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి వారి పెరుగుదలకు ఎన్నో సౌకర్యాలు అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో కల్వర్టుల నిర్మాణం

**-పయ్యావుల సోదరుల చొరవతో దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం**



కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త**

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ మోదటి రోడ్డులో మేజర్ గ్రామ పంచాయతీ నిధులు 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 2 లక్షల రూపాయల వ్యయంతో రెండు కల్వర్టుల నిర్మాణం ప్రారంభమైంది. ఇక్కడ కల్వర్టు లేకపోవడంతో మురుగునీటి కాలువపై వేసిన బండలు దాటుకొని పాఠశాలలకు వెళ్లి రావడానికి చిన్న పిల్లులు, రాకపోకలకు ముసలివాళ్ల తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో స్థానికులు విషయాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈక్రమంలోనే వారి చొరవతో పంచాయతీ నిధులతో కల్వర్టుల నిర్మాణం ప్రారంభంకాగా ఇదివరకే అక్కడ ఎంజీ ఎన్‌ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణ పూర్తీ చేయగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల నుండి సమస్య ఉన్నా, అనేక మార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఇప్పటికి పయ్యావుల సోదరుల చొరవతో సమస్య పరిష్కారమైందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మీనుగ రామాంజినేయులు, టీడీపీ బూత్ కన్వీనర్లు చంగల వీరేష్‌బాబు, చంగల మోహన్, కటికం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

**బత్తలపల్లి జూలై 11 ప్రభాతవార్త**



కనిపించకుండా పోయిన నరసమ్మ ఫైల్ ఫోటో

మండలంలోని పొటమర్రి గ్రామానికి చెందిన మహిళ మిస్సింగ్ అయినట్లు భర్త ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోట్లమర్రి గ్రామానికి చెందిన హరిజన బత్తల బాల పెద్దన్న భార్య నరసమ్మ శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింద న్నారు. చుట్టుపక్కల ఇళ్లలోనూ, గ్రామం లోనూ వెతికినప్పటికీ ఆచూకీ తెలియలే దన్నారు. దీంతో నరసమ్మ భర్త బాల పెద్దన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నరసమ్మ వయసు 48 సంవత్సరాలన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో లేత్, వెల్డింగ్ దుకాణంలో అగ్నిప్రమాదం

**-పరికరాలు, వస్తువులు కాలిపోవడంతో రూ.1.5 లక్షలు ఆస్తినష్టం**

**ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త**





విద్యుత్ షార్ట్స్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగిన లేత్, వెల్డింగ్ దుకాణం

పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన కె.కె.ఫిల్లింగ్ స్టేషన్ వెనుకవైపు పునగల మహమ్మద్ హుసేన్ లేత్, వెల్డింగ్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా



కాలిపోయిన పరికరాల దృశ్యం

అగ్ని ప్రమాదం జరిగింది. రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటల సమయంలో దుకాణంలోంచి ఉన్నఫలంగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. దీంతో వారు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా టమోటా బాక్సులకు మంటలు అంటుకొని దుకాణంలోని వెల్డింగ్ మిషన్, డైనమో, సీసీ కెమెరాలు, ఇతరత్రా వస్తువులు కాలిపోయాయి. ప్రమాదంలో తనకు 1.5 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితుడైన దుకాణం యజమాని మహమ్మద్ తెలిపారు.

# పంచాయతీల అభివృద్ధి సూచికపై శిక్షణా కార్యక్రమం

**-హాజరైన మండలస్థాయి అధికారులు, సిబ్బంది**

**ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త**



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగా కేంద్రంలో శుక్రవారం పంచాయతీల అభివృద్ధి సూచికపై శిక్షణా కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఆదేశాల మేరకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో అధికారులు, మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ అభివృద్ధి సూచికలో ఏప అంశాలను పొందుపర్చాలి అన్న విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఈవోఆర్‌డీ పి.సతీష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, మండల పరిషత్ ఏవో శంకర్, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, ప్రభుత్వాసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ వినీత, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, సచివాలయ ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన అధికారులు, సిబ్బంది

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంపిపి

**అగళి, జులై 11 ప్రభాతవార్త**



ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతోపాటు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఏడాది కాలంలో పూర్తి చేసిన పనుల గురించి ఇంటింటికీ వివరిస్తూ ఎంపిపి రేణుకా కామరాజు ఆధ్వర్యంలో పూలపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలతోపాటు, హామీ ఇవ్వని పనులను సైతం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే వృద్దులకు, దివ్యాంగులకు ఒకేసారి 4వేల పెన్షన్ బకాయిలతో అందించారన్నారు. ఇదే వెయ్యి రూపాయల పెన్షన్‌ను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పెంచడానికి ఐదేళ్లు పట్టిందని తెలిపారు. అమ్మఒడి పథకం కింద వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఇంట్లో ఐదు మంది పిల్లలు ఉంటే ఒక్కరికి మాత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికి వందనం కింద 13వేల ప్రకారం తల్లుల ఖాతాల్లోకి జమా చేశారని, సబ్సిడితో గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నారని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశ పెడుతున్నారని, వారం పదిరోజుల్లో గత ప్రభుత్వం రైతు భరోసా కింద 13500 ఇస్తే, కూటమి ప్రభుత్వం కేంద్ర నిధులతో కలిపి విడతల వారీగా అన్నదాత సుఖీభవ కింద 20వేలు అందిస్తారని తెలిపారు. పాఠశాలలు తెరిచిన వెంటనే పిల్లలకు పుస్తకాలు, షూలు, బ్యాగులను అందజేశారని, మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం అందించిన ఘనత చంద్రబాబుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నరసింహమూర్తి, నాయకులు సిద్దరంగప్ప, జోగేష్, రెడ్డి, కోడిపల్లి గోవిందరాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస శుక్రవారం చోళమాంబ దేవికి విశేష పూజలు

**అమరాపురం జూలై 11 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన అమరాపురం నందు గ్రామ దేవత చోళమాంబ దేవి దేవాలయం నందు ఆషాడ మాస శుక్రవారం చోళమాంబ దేవికి విశేష పూజలను ఆలయ అర్చకులు శ్రీనివాస్ నిర్వహించారు. ముఖ్యంగా అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చే రూపంలో చోళమాంబ దేవికి ప్రత్యేక అలంకరణచేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.

# పిసిపి తండాలో ఎనిమిది లక్షల వ్యయంతో పైప్ లైన్ పనులు ప్రారంభం

**వజ్రకరూర్ జూలై 11 ప్రభాతవార్త**



పైప్ లైన్ పనుల కొరకు భూమి పూజ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

మండలంలోని పిసిపి తండా గ్రామంలో శుక్రవారం 8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ న్ పనులను శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ప్యాపిలి నాగేంద్ర స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నీళ్ల బావి ప్రాంతంలోని బోరు నుండి ఓ హెచ్ ఆర్ ట్యాంక్ వరకు పైపులైన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. దీంతో పనులను శుక్రవారం మొదలుపెట్టారు. పైప్ లైన్ ఏర్పాటు ద్వారా గ్రామంలో నీటి కష్టాలు తీరున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో మౌలిక వసతులు కలిపే ప్రత్యేక దృష్టి సారించిందన్నారుల. మంత్రికి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ నాగన్న సంక్యానాయక్, తులసినాయక్, హేమ్లా నాయక్, రాముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు, నాటు సారాను పూర్తిగా నిర్మూలించండి

**పుట్టపర్తి రూరల్ జులై 11 ప్రభాతవార్త :**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాటు సారా కల్తీ కల్లును నిర్మూలించాలని అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య తెలిపారు.జిల్లా సమీక్ష సమావేశం శుక్రవారం అనంత పురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా లోని ఎక్సైజ్ అధికారుల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాటుసారాను అరికట్టడంకోసం ప్రభుత్వం ప్రకటించిన నవోదయమ్ 2.0 కార్యక్రమం అమలు గురించి, జిల్లా లోని మద్యం షాపులు, బార్లలైసెన్స్,అమలు చేయవలసిన విధి విధానాల గురించి విస్తృతంగా అధికారులతో చర్చించారు. అదే విధంగా జిల్లా లో కల్తీ మద్యం కల్తీ కల్లు లేకుండా, కల్తీ మద్యం తయారీ, అమ్మకం దారులపై పాత ముద్దాయిలపై గట్టి నిఘా ఉంచాలని, అదేవిధంగా పెండింగ్ కేసులలోని ఇన్వెస్టిగేషన్ సత్వరమే పూర్తి చేసి ఛార్జ్ షీట్ తొందరగా వేయాలని కార్యాచరణలో తెలియజేశారు. ఈ సమావేశంలో పుట్టపర్తి డిపి ఈవో గోవింద నాయక్, ఏ ఈ యస్ లు శ్రీ నరసింహులు, శ్రీరామ్‌తోపాటు 8మంది ఎస్‌హెచ్‌ఓలు, చెక్‌పోస్ట్, బీఎంపిపిల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారికి శాకాంబరీ అలంకారం

**గుత్తి, జూలై 11 ప్రభాతవార్త**



గుత్తి పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాసం శుక్రవారం పురస్కరించుకుని శాకాంబరిదేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు. అనంతరం దేవస్థానం ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, సహస్రనామార్చన, లలిత సహస్రనామ పారాయణం, మహా మంగళహారతి, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వాసవి మహిళా మండలి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుత్తి ఆర్‌ఎస్‌లోని ఆర్యవైశ్య దేవస్థానంలో కొట్రికి అపర్ణ, శిరీష, ప్రియాంకల ఆధ్వర్యంలో అమ్మవారికి శాకాంబరి అలంకారం నిర్వహించారు.

# ఏడాది సుపరిపాలనలో ఇంటింటికి కరపత్రికల పంపిణీ

**అమరాపురం జులై 11 ప్రభాతవార్త**



కరపత్రాలు అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం 13వ వార్డు నందు శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఏడాదిలోపు ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాల గురించి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వివరించడం తోపాటు కరపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్, తల్లికి వందనం, పింఛన్లు పెంచడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు యంజారప్ప, ఉపాధ్యక్షుడు జియోహరీష్ కుమార్,భూత్ కన్వీనర్ బాలచంద్రరావు , జాలిబావిఈరలింగప్ప, టీ స్టాల్ మంజునాథ్, కురుబ శివకుమార్ మంజునాథ్, లలిత్ కుమార్, కిరణ్ ,దాదా పీర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూదిలి పంచాయతీ ఆఫీస్‌కు నూతన ట్రాక్టర్

**-ఎంపిడిఒ నరేంద్రకుమార్ చేతుల మీదుగా అందజేత**

**గోరంట్ల, జులై 11 ప్రభాతవార్త**



ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎంపిడిఒ

మండలం లో ని బూదిలి పంచాయతీ కార్యాలయా నికి ప్రభుత్వం తరుపున నూతన ట్రాక్టర్‌ను మంజూరు చేయడంతో శుక్రవారం స్థానిక ఎంపిడిఒ నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయానికి అప్పగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచు ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది సమక్షంలో నూతన ట్రాక్టర్‌ను అందచేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్స్, మాస్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి రవి, లక్ష్మీపతి, రామచంద్ర, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను ప్రజలకు అందిద్దాం... పాలనలో భాగస్వామ్యం అవుదాం

**-ఎంపిపి ప్రమీలమూర్తి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం**

**-అన్ని శాఖలు ప్రభుత్వ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- ఎంపిడిఒ నరేంద్ర**

**గోరంట్ల, జులై 11 ప్రభాతవార్త**





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి ప్రభుత్వ పాలనలో భాగస్వామ్యం అవుదామని ఎంపిడిఒ నరేంద్రకుమార్ సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి ప్రమీలమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల్లో మండల వ్యాప్తంగా ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనులు మరియు చేపట్టబోయే పనుల గురించి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఒ నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలపై ప్రధానంగా అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతిప్రసాద్, వైసిపి రామలక్ష్మమ్మ, ఇన్‌చార్జ్ ఇఒఆర్‌డి సుబ్రమణ్యం, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మజ్దూర్ యూనియన్ బలపరిచిన ప్యానెల్‌ను గెలిపించాలి

**గుత్తి, జూలై 11 ప్రభాతవార్త**

రైల్వే ఇనిస్టి ట్యూట్ ఫర్ ఎన్నికలు పుర స్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బలపరిచిన ప్యానెల్‌ను గెలిపించాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టీ విరామ సమయంలో కార్మిక సంఘాలు ఏడిఎస్ నారాయణ, షెడ్డు బ్రాంచ్ కార్యదర్శి రామాంజనేయులురెడ్డి, ఓపెన్‌లైన్ బ్రాంచ్ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో రసూల్‌తో పాటు కార్యదర్శిని మిగతా డైరెక్టర్లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో రైల్వే కార్మికులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# జెఎల్‌ఎం గ్రేడ్-2 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**గుత్తి, జూలై 11 ప్రభాతవార్త**



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

దీర్ఘకాలికంగా విద్యుత్ సంస్థలో జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ జిల్లా డివిజన్ అధ్యక్షులు వెంకటేష్‌నాయక్, శరత్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని, పాత సర్వీస్ రూల్స్ రద్దుచేసి ఏఎల్ఎం ప్రమోషన్ ఇవ్వాలని, మెడికల్ లీవులు వర్తింపచేయాలని, జాబ్‌చార్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్ళైకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసి సుపరిపాలన అంటారా

### కూటమి తప్పులను ప్రజలకు వివరించాలని శ్రేణులకు పిలుపు

**రాయదుర్గం జూలై 11 ప్రభాతవార్త**

అభివృద్ధిని గాలికి వదిలేసి కూటమినేతలు మాయమాటలు చెబుతున్నారని వైసీపీ నేతలు దుయ్యబట్టారు రాయదుర్గం మండలం74 ఉడేగోళం శుక్రవారం మద్దనేశ్వరస్వామి కళ్యాణమండపంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకుడు నరేష్ కుమార్ రెడ్డి తదితరులు హాజర య్యారు. ముందుగా పార్టీ నియోజకవర్గ, మండల, అనుబంధ సంఘాల కమిటీల్లో నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. ఖిరీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీఖి క్యూఆర్ కోడ్ను ఆవిష్కరించారు. అనంతరం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఒక్క కొత్తఫించన్ మంజూరుచేయకుండా నగదుమొత్తం పెంచామని గొప్పలు చెప్పుకుం టున్నారని దుయ్యబట్టారు. తల్లికి వందనంఖితో పిల్లల తల్లులను మోసగించారన్నారు. 87 లక్షల మందికి రూ.13 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే, కేవలం రూ.8 వేల కోట్లు ఇచ్చారని విమర్శించారు. ముఖ్యంగా రైతాంగాన్ని నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మండిపడ్డారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలోనే వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వాపోయారు. చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# అన్నదాత సుఖీభవ అర్హత జాబితాలో లేకపోతే ఈ నెల 13 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు

**అగళి, జులై 11 ప్రభాతవార్త**



అన్నదాత సుఖీభవ సమీక్ష నిర్వహిస్తున్న ఏఓ

అన్నదాత సుఖీభవ అర్హత జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనగా కిసాన్ సమ్మాన్ యోజన, అన్నదాత సుఖీభవ రెండు కలిపి ఏడాదికి 20వేలు మూడు విడతల్లో అందజేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఈ నెలాఖరులోగా మొదటి విడత రాష్ట్ర ప్రభుత్వం నుంచి 5వేలు, కేంద్ర ప్రభుత్వం నుంచి 2వేలు జమా చేయనున్నారు. ఈ పథకానికి అర్హులైన జాబితాను ఇప్పటికే రైతు సేవా కేంద్రాల్లో విడుదల చేశారు. అర్హత ఉండి,జాబితాలో పేర్లు లేనట్లైతే రైతే సేవా కేంద్ర సిబ్బందిచే అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్‌లో గ్రీవెన్స్ ఫిర్యాదును ఈ నెల 13వ తేదిలోపు నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకానికి ఆధార్ తప్పుగా నమోదు, ఒక్క ఆధార్‌కు రెండు మూడు పట్టాదారు పాసుపుస్తకాల అనుసంధానం, ఆధార్ అనుసంధానం కాకపోవడం తదితర సమస్యలు ఉన్నవారు, తహశీల్దారును సంప్రదించి వెబ్‌ల్యాండ్‌లో సరి చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 పైన అన్ని శాఖల వారికి శిక్షణ



శిక్షణనిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జులై 11 ప్రభాతవార్త**

మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 పైన బెళుగుప్ప మండలంలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్‌ల వారికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు 2023-2024 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన వాటిపై శిక్షకులు వర్ల శంకర్ వివరించడమైనది. అదేవిధంగా వారి వారి డిపార్ట్మెంట్ల వారు గ్రామపంచాయతీ నుంచి మండల వరకు డేటా కలెక్షన్ అనేది తప్పనిసరిగా క్లారిటీగా ఇవ్వాలని అందరికీ తెలియజేయజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు బలోపేతం చేయడానికి, అభివృద్ధి పథంలో నడిపించడానికి మంచి అవకాశం, ఈ పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ 2.0 వలన గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించుటకు మంచి అవకాశం మన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లక్ష్మినారాయణ, విస్తరణ అధికారి శివరంజని, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, ఇతర డిపార్ట్మెంట్ వారు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్‌కు సన్మానం

**అమరాపురం జూలై 11 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాకేష్ కు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ టిడిపి మండల కన్వీనర్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజ్ ల సమక్షంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మైనార్టీ నాయకుడు దాదా పీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, హనుమంతు ,సిద్దేశ్వర తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు కేశాపురం పంచాయతీలో ఇంటింటికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన

**కొత్తచెరువు జులై 11 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన లో తొలిఅడుగు అనే కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం కేశాపురం పంచాయతీలో శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నిర్వహించే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కొత్త చెరువు మండలంలోని కేశాపురం పంచాయతీలో శనివారం ఉదయం 10:30 గంటలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ఇంటింటి కార్యక్రమానికి హాజరై ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తారు.

# ఇంటింటికి సంక్షేమం... ఇదే తొలి ఏడాది విజయం

-గోరంట్ల రాజీవ్‌కాలనీలో...గడపగడపకు కరపత్రం

-ముఖ్యఅతిథిగా హాజరైన మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సోమశేఖర్, నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్

**గోరంట్ల, జూలై 11 ప్రభాతవార్త**



సంక్షేమ పథకాల గురించి వృద్ధురాలిని అడుగుతున్న మాజీ ఎంపిపి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు సుపరిపాలనలో తొలి అడుగు అనే నినాదంతో డోర్ టు డోర్ క్యాంపెయింగ్‌కు నాంది పలికారు. గోరంట్ల పట్టణ కేంద్రంలోని



కరపత్రాల పంపిణీలో పాల్గొన్న మండల కన్వీనర్

రాజీవ్‌కాలనీలో గోరంట్ల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బూత్ కన్వీనర్ల నేతృతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజీవ్‌కాలనీలో శుక్రవారం మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, పార్టీ నాయకులు మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నాగేనాయక్, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, కక్కల రఘునాథ్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు స్థానిక పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ సద్దాం, మునిస్వామి, రమణ, మూర్తి, తదితరుల నేతృతంలో పార్టీ శ్రేణులు రాజీవ్‌కాలనీలో పార్టీ ముద్రించిన కరపత్రాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజల నుండి వస్తున్న ఆదరణపై పార్టీ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మల్లాపల్లి నరేష్‌యాదవ్, ఆగిశం నాగరాజు, దేవరకొండ మునిస్వామి, తిప్పరాసుపల్లి రాజా, మేకల జయరాం, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, మల్లాపల్లి వెంకటరెడ్డి, వృషభ, చాంద్‌బాషా, నరేంద్రరాయల్, కురుబ మల్లికార్జున, వార్డు మెంబర్ రామచంద్ర, నాగమణి, గుంటిపల్లి చంద్ర, మహేంద్ర, డీలర్ రమేష్, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, వాల్మీకి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసేందుకే సుపరిపాలనలో తొలి అడుగు

-తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న టిడిపి మండల కన్వీనర్ అభిలాష్

**లేపాక్షి, జులై 11 ప్రభాతవార్త**

మండలంలోని సిరివారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీమార్కెట్‌యార్డ్‌చైర్మన్ సిరివారంకిష్టప్ప, క్లస్టర్‌ఇన్‌చార్జ్ మారుతిప్రసాద్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యాపరంగా సమూలమైన మార్పులు జరిగాయన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను క్రమపద్ధతిలో అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కార్యక్రమానికి హాజరై టిడిపి నాయకుడు మృతి

**బుక్కపట్నం జూలై 11, ప్రభాతవార్త**



మృతి చెందిన సత్యప్ప గారి గంగన్న (ఫైల్ ఫోటో)

సుపరిపాలనకు హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసి సత్యప్ప గారి గంగన్న ఆకస్మికంగా మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా బుక్కపట్నం మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ లో ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇదే కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీ సత్యప్ప గారి గంగన్న హాజరయ్యారు. కొంత సమయానికి ఆయన అస్వస్థకు గురై క్రింద పడిపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన సొంత వాహనంలో పుట్టపర్తి ఆసుపత్రికి తరలించారు. ఆయనకు మధుమేహం ఉండడంతో షుగర్ లెవెల్ తగ్గి గుండెపోటుతో మృతి చెందినట్లు అక్కడ డాక్టర్లు నిర్ధారించారు. ఎమ్మెల్యే ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గంగన్న మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గంగన్న మృతి చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి వల్ల రఘునాథ్ రెడ్డిలు వారి కుటుంబానికి తమ సంతాపం వ్యక్తం చేశారు.

# యువతలో నైపుణ్యం ఉన్నప్పుడే దేశ అభివృద్ధి

**రాయదుర్గం జూలై 11 ప్రభాతవార్త**

యువతలో నైపుణ్యం ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని స్థానిక కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ పేర్కొన్నారు శుక్రవారం కెటీఎస్ డిగ్రీ కళాశాల లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు కళాశాల ఆర్థిక శాస్త్రం గ్రామీణ అభివృద్ధి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా" కే. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రపంచానికి జనాభా సమస్యగా ఉండగా నేడు అధిక జనాభా కలిగిన దేశాల వైపు మిగతా దేశాలు చూస్తున్నాయనీ ఇది మనదేశానికి మంచిదే నన్నారు. చైనా ఎక్కువ సంతానం ఉన్నవారికి ప్రోత్సాహాలు ఇస్తున్నదని అక్కడ యువత లేకపోవడం సమస్య అయిందని, మన దేశం యువతతో ఉరకలు వేస్తున్నదని, యువభారత్ గా ఉంటున్నదని అయితే ఈ యువత నైపుణ్య యుతంగా ఉన్నప్పుడే దేశం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. అధ్యాపకులు ప్రసంగిస్తూ, వనరులను సద్వినియోగం చేసుకోగలిగిన ప్రజలు, నైపుణ్యాలను కలిగిన ప్రజలు, శ్రమించ గలిగిన ప్రజలు ఉంటే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల వృక్ష శాస్త్రం, యన్. ఎస్. ఎస్. ఆధ్వర్యంలో బాటనీ గార్డెన్ దారిలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి తమ శ్రమదానం ద్వారా గార్డన్ దారిని అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు బాలానరసింహులు మరియు బాబు, దేవదాస్, రఘు, విజయ్ కమార్, చంద్రశేఖర్, యన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కోదండరాములు, డి. నారాయణ, దొడ్డ నాగప్పలు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో సంతకం ఫోర్జరీ వ్యవహారంలో.. సూత్రధారులెవరు

-వివిధ కోణాల్లో దర్యాప్తు చేపడుతున్న కంబదూరు పోలీసులు

-ఫోర్జరీ సంతకాల ధ్రువీకరణ పత్రాలతో కళ్యాణదుర్గం తహశీల్దార్‌కు అడ్డంగా దొరికిపోయిన ఇద్దరు వ్యక్తులు

-సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్న వీడియో



కంబదూరు తహశీల్దార్ కార్యాలయం

**కంబదూరు, జూలై 11, ప్రభాతవార్త**

కంబదూరు మండలం తహశీల్దార్ బాలకిషన్ సంతకం ఫోర్జరీ పై పోలీసులు సమగ్ర విచారణకు దిగారు. గత కొద్ది రోజుల కిందట ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేశారంటూ కంబదూరు పోలీస్ స్టేషన్లో ఎమ్మార్వో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారణ చేపడుతున్నారు. రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేస్తారు ,ఏయే పత్రాలు అవసరమవుతాయి ఫోర్జరీ సంతకాల దస్త్రాలను గుర్తించేందుకు పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజుల్లో విచారణ పూర్తి చేసి, ఈ ఫోర్జరీ ముఠా వివరాలు మీడియాకు తెలిపే అవకాశం ఉన్నట్లు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది. మండల మెజిస్ట్రేట్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి లక్షల విలువల చేసే భూములను కాజేస్తుండడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .ఈ అక్రమాలకు పాల్పడుతున్న సూత్రధారులు ఎవరు వారి వెనుక ఎవరెవరు ఉన్నారు అనేది పోలీసుల దర్యాప్తులో నిజాలు నిగ్గు తేలే అవకాశం ఉంది. పోలీసులు ఫోర్జరీ ముఠాను అరెస్ట్ చేసి చట్టబద్ధంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఫోర్జరీ సంతకం కలిగిన భూ ధ్రువీకరణ పత్రాలను ఇద్దరు వ్యక్తులు కొద్ది రోజుల క్రితం కళ్యాణదుర్గం తహశీల్దార్ భాస్కర్ దగ్గరకు తీసుకెళ్లిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతుంది. వరుసగా ఎమ్మార్వోల సంతకాలు ఫోర్జరీ కావడంతో వారు విధి నిర్వహణలో ఆందోళన చెందుతున్నారు .

# కోవెలగుట్టపల్లిలో వోల్టేజ్‌తో ఇబ్బందులు

### పట్టించుకోని అధికారులు

**పుట్టపర్తి టౌన్, జులై 11, ప్రభాతవార్త**



వృధాగా ఉన్న ట్రాన్స్ఫార్మర్

మున్సిపాలిటీ పరిధిలోని కోవెలకుంటపల్లిలో విద్యుత్‌లో ఓల్టేజ్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. జిల్లా కేంద్రం అయిన పుట్టపర్తి కి కూత వేటు దూరంలో ఉన్న ఈ గ్రామానికి గత కొన్ని రోజులుగాలో వోల్టేజ్ తో సమస్యలు ఎదురవుతున్నా. సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్న గ్రామానికి అదనంగా మరో ట్రాన్స్ఫారంను ఏర్పాటుచేయాలని అధికారులను కోరినప్పటికీ పెడచెవిన పెడుతున్నారన్నారు. పట్టణ సమీపంలో పలుచోట్ల దిష్టిబొమ్మల ట్రాన్స్ఫార్మర్లు వృధాగా ఉన్న వాటిలో ఏదో ఒక ట్రాన్స్ఫార్మర్ ను తరలించి సమస్య పరిష్కరించవచ్చున్నారు. ట్రాన్స్ఫార్మర్లు లేవని విద్యుత్ ఏఈ సమస్యను దాటివేస్తున్నారన్నారు. లో వోల్టేజీతో టీవీలు, ఫ్యాన్లు, పనిచేయడం లేదన్నారు. గ్రామంలో పలుచోట్ల టీవీలు, ఫ్యాన్లు, మోటార్లు కాలిపోయాయి అన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**రామగిరి, జులై 11 ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

రాప్తాడు నియోజకవర్గం శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పేరూరు గ్రామంలో రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ.. పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ..సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పథకాల గురించి వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం గురించి వివరిస్తూ మండల క్లస్టర్ కో కన్వీనర్ తి చిత్తరంజన్ గ్రామ పాటీ అధ్యక్షులు వడ్డీ సుబ్బు యూనిట్ ఇన్చార్జి కే శ్రీనివాసులు 208 బూత్ కన్వీనర్ దాదా పీర్ డీలర్ జనార్ధన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంటి మాదన్న నాగేష్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సచివాలయ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ తిప్పయ్య



కార్యక్రమానికి హాజరైన సచివాలయ ఉద్యోగులు

**కంబదూరు, జూలై 11, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య, ఈ ఓ ఆర్ డి , డిప్యూటీ ఎంపీడీవో లీలాబాయి ఆధ్వర్యంలో మండల అభివృద్ధి లక్ష్యాలపై మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు, సామాజిక అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. సెక్రెటరీ మహేష్, సురేష్ పలువురు అధికారులు సచివాలయ ఉద్యోగులకు కార్యక్రమంలో శిక్షణ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు , డిజిటల్ అసిస్టెంట్ లు, సర్వేయర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, మహిళా పోలీసులు , తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం, భూతగదాతో హత్య...!

### ఐదు మంది నింధితుల అరెస్టు...!

**ధర్మవరం, జూలై 11(ప్రభాతవార్త)**





విలేఖరుల సమావేశంలో అరెస్టువివరాలను వెల్లడిస్తున్న దర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, ముదిగుబ్బ సీఐశివరాముడు

వివాహేతర సంబంధం, భూమి విషయంలో మ దిగుబ్బలో జరిగిన హత్య కేసులో ఐదు మందిని అరెస్టు చేసినట్టు ధర్మవరం డీఎస్పీ హేమంతకుమార్ తెలిపారు. ధర్మవరంలో డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం మదిగుబ్బ హత్యకేసుకు సంబంధించిన అరెస్టు వివరాలను డీఎస్పీ, ముదిగుబ్బ సీఐ శివరాముడుతో కలిసి విలేఖరులసమావేశంలో వెల్లడించారు. ఈనెల 3వతేదీ మదిగుబ్బ గ్రామశివారులోని బైపాసురోడ్డుకు దగ్గరలో చిన్నబుడ్డం గుట్టవద్దగల ఓ పొలంలో ఒక వ్యక్తి శవం తలలేకుండా మొండెం మాత్రమే ఉండటం, అక్కడే కొత్తస్కూటిని నిలబెట్టి ఉండటాన్ని చూసిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అం దించారు. దీంతో సీఐ శివరాముడు సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. స్కూటి, అతని సెల్ఫోన్ ఆధారంగా మృతుడు పేరు విశ్వనాథ్, తనకల్లు మండలం ఎర్రగుంటపల్లి గ్రామం అని, ప్రస్తుతం కదిరిలోని శివాలయం వీదిలో కాపురం ఉంటున్నారని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ తరువాత మృతుడు విశ్వనాథ్ భార్య శ్యామల పిర్యాదు మేరకు ఈనెల 3వతేదీనే కేసు కేమోదు చేయడంజరిగిందన్నారు. ఆ తరువాత ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ముదిగుబ్బ సీఐ శివరాముడు కేసు దర్యాప్తు చేసి మృతిచెందిన విశ్వనాథ్ ఫోన్ కాల్ డాటా ఆధారంగా అనుమానితులైన బత్తలపల్లి మండలం గరిశనపల్లి వాసి కమతంకాటమయ్య, య రాయపల్లికి చెందిన సాకే మధుబాబు, ఓడీసీమండలం గాజుకుంటపలపి గ్రామానికిచెందిన బెట్టకుంట వెంకటరమణప్ప, శెట్టివారిపల్లికి చెందిన మంకముతక శంకరలను గురువారం సాయంత్రం ముదిగుబ్బ మండల రాళ్ల అనంతపురంక్రాస్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండిమూడు వేటకొడవళ్లు, ఒక ఆటో, మొబైల్ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్కు నిమిత్తం కోర్టులో హాజరపరిచామన్నారు. హత్యకు గల కారణాలు: మృతుడు విశ్వనాథ్కు 20 ఏళ్లక్రితం ఒడిసి మండగాజుకుంటపల్లి గ్రామానికి చెందిన బెట్టకుంట వెంకటరమణ పెద్దకుమార్తె శ్యామలతో వివాహంఅయింది. అయితే మృతుడు తన మరదలతో వివాహేతర పెట్టుకోవడమే కాకుండా తన అత్త పేరిట ఓడీసీ మండలంలోని గాజుకుంటపల్లి గ్రామం వద్ద ఉన్న విలువైన భూములు అమ్ముకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మామ వెంకటరమణ తన భూములను ఎలా అమ్ముకుం టావని అల్లుడిపై కక్ష పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో మొదటి ముద్దాయి అయిన కమతం కాటమయ్యకు తన అల్లుడిని హత్య చేయడానికి రూ.4లక్షలకు సుఫారి కుదుర్చుకోగా ఇందుకు మధ్య వర్తిగా 5వముద్దాయి మంకముతకశంకరను ఎం చుకున్నాడు. అందులో భాగంగా కాటమయ్య గత నెలలు నుండి విశ్వనాథ్ తో పరిచయం పెంచుకుని చనువుగా ఉండేవాడు. ఈ క్రమంలో రూ.50వేలు అవసరం ఉందని ఆ డబ్బు ఇవ్వాలని విశ్వనాథ్ కాటమయ్యను అడిగాడు. దీంతో కాటమయ్య ముదిగుబ్బకు రమ్మని చెప్పాడు. ముందుగానే వేసుకున్న పథకం ప్రకారమే కాటమయ్య, మరో ఇద్దరు ఆటో డ్రైవర్లు కమతం రామక్రిష్ణ, సాకే మధుబాబులను మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో మృతుడు విశ్వనాథ్ను మదిగుబ్బ గ్రామ శివారులోని బైపాసు రోడ్డు సమీపంలోని అటవీ ప్రాంతంలోకి మద్యం సేవించడానికి అని నమ్మించి పిలుచుకుని వెళ్లారు. అక్కడ విశ్వనాథ్ను కొడవళ్లతో నరికి హత్య చేసి తల మొండెం వేరు చేసి పడేసి వచ్చిన ఆటోలోనే పారిపోయారని డీఎస్పీ తెలిపారు.

# పండుగ వాతావరణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

### పాల్గొన్న ఎంఎల్ఏ ఎంఎస్ రాజు

**గుడిబండ జులై 11 ప్రభాతవార్త**



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఏ

మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ఎంఎస్ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలు అందరికి సవ్యంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, మద్దనకుం టప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, లాయర్ శివకుమార్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపిటిసి వనజాశశిధర్, క్లస్టర్ ఇంచార్జిలు భీమరాజు, బాలేపల్లి రాజు, మాజీ ఎంపిటిసిలు నజీర్, రాజేంద్ర, బూదిపల్లిజయరామ్, షబ్బీర్, బాదిపల్లెప్ప, చిత్రశేఖర్, గిరిధర్, శ్రీనివాస్, నాగేంద్రప్ప, లక్ష్మీనారాయణ, పవన్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గుంతకల్లు, జూలై 11 ప్రభాతవార్త**

పట్టణంలోని మార్కెట్‌యార్డ్, ఇండస్ట్రియల్ ఏరియా సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడిఇ నాగేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సచివాలయ సిబ్బందికి వీడ్కోలు కార్యక్రమం

**చిలమత్తూరు. జూలై 11 ప్రభాతవార్త**

మండలంలోని శెట్టిపల్లి సచివాలయ సిబ్బందికి శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన సచివాలయ సిబ్బంది బదిలీల అనంతరం శెట్టిపల్లి గ్రామ సచివాలయ సిబ్బందికి గ్రామ సర్పంచు చామంతి, ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, మునిశంకర్‌రెడ్డి, నాగరాజు, నవీన్, రావణ్, రాజారెడ్డి, నరసింహారెడ్డి, రఫీక్, స్వామి, నరసారెడ్డి, శివారెడ్డి, గోవింద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళుతున్న వారిని సన్మానించిన దృశ్యం

12-7pg10.qxd:12-7pg10.qxd 12/07/25 11:16 PM Page 1



# ఫిఫా ర్యాంకింగ్స్‌లో..భారత్ పరిస్థితి దారుణం



## 8 యేళ్లలో అత్యంత చెత్త రికార్డు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో భారత్ ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో ఒకటిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇదే సమయంలో భారత్ ఫుట్‌బాల్ జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఫుట్‌బాల్ ర్యాంకింగ్స్‌లో టీమిండియాకు పెద్ద నష్టం వాటిల్లింది. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా) విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత్ 133వ స్థానానికి పడిపోయింది. ఇది భారత ఫుట్‌బాల్ జట్టుకు గత 8 ఏళ్లలో అత్యంత చెత్త ర్యాంకింగ్. అంతకు ముందు భారత జట్టు 2016-2017 సీజన్‌లో 130వ స్థానం కంటే దిగువకు వచ్చింది. ఈ ర్యాంకింగ్స్‌లో నష్టానికి ఒక ప్రధాన కారణం. భారత్ 2025లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడకపోవడం. భారత ఫుట్‌బాల్ జట్టు ఇంతకుముందు 127వ స్థానంలో ఉంది. కానీ ఇప్పుడు 2025లో పేలవమైన ప్రదర్శనకు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. టీమిండియా 7 స్థానాలు కిందకు పడిపోయి 133వ స్థానానికి చేరుకుంది. 2025లో భారత్ ఇప్పటివరకు మొత్తం 4 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. వాటిలో మూడు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది.

దురదృష్టవశాత్తు ఈ నాలుగు మ్యాచ్‌లు కూడా భారత్ కంటే తక్కువ ర్యాంకింగ్‌లో ఉన్న జట్లతోనే ఆడటం గమనార్హం. దీంతో భారత జట్టుపై ఎక్కువగా ప్రశ్నలు తలెత్తాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసినప్పుడు జట్టు ఫామ్‌పై విమర్శలు మొదలయ్యాయి. ఆ మ్యాచ్‌లో భారత్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. భారత జట్టు తన అత్యుత్తమ ర్యాంకింగ్‌ను 1996లో సాధించింది. అప్పుడు అది 94వ స్థానానికి చేరుకుంది. మరోపక్క పాకిస్థాన్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 133వ స్థానంలో ఉండగా, పొరుగు దేశమైన పాకిస్థాన్ పరిస్థితి మరింతదిగజారింది. పాకిస్థాన్ టాప్200 ర్యాంకింగ్స్‌లో కూడా లేదు. తాజా ర్యాంకింగ్స్‌లో పాక్ జట్టు మూడు స్థానాలు కిందకు పడిపోయి 201వ స్థానానికి చేరుకుంది. భారత మరో పొరుగు దేశం బంగ్లాదేశ్ ప్రస్తుతం 184వ స్థానంలో ఉంది.



# ఆస్ట్రేలియా మల్టీ ఫార్మాట్ టూర్
## టీమిండియా కెప్టెన్‌గా రాధ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో తలపడే భారత్ క్రికెట్ ఎ జట్టు కెప్టెన్‌గా రాధా యాదవ్ నియమితులైంది. ఆగస్టు 7 నుండి 24 వరకు జరగనున్న ఆస్ట్రేలియాలో జరగనున్న బహుళ ఫార్మాట్ పర్యటన కోసం భారత ఎ మహిళా జట్టుకు స్పిన్నర్ రాధా యాదవ్ నాయకత్వం వహిస్తారు. భారత మహిళలు మూడు టి20లు మరియు 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడనున్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా-ఎ తో 4 రోజుల మ్యాచ్ ఆడనున్నారు. ఈ పర్యటన ఆగస్టు 7 నుండి మూడు టి 20 మాకేలో ప్రారంభమవుతుంది. తదుపరి మూడు 50 ఓవర్ల మ్యాచ్‌ల కోసం బ్రిస్బేన్‌లోని నార్స్‌కు టీమిండియా వెళుతుంది, భారత మహిళల సీనియర్ జట్టు తరపున ఏడు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడిన మిన్ను మణి ఈ పర్యటనకు డిప్యూటీ కెప్టెన్‌గా ఎంపికయింది. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో టి20 జట్టులోకి తిరిగి వచ్చిన ఓపెనర్ షఫాలి వర్మ అన్ని ఫార్మాట్ స్క్వాడ్‌లలో చోటు దక్కించుకుంది. అలాగే సజన సజీవన్, ఉమా చెత్రీ, టైటాస్ సాధు, షబ్నమ్ షకీల్ టి20 జట్టులో స్థానం లభించగా, శ్రేయాంక పాటిల్ అతి తక్కువ ఫార్మాట్ మ్యాచ్‌లలో పాల్గొనుంది. ప్రియా మిశ్రా ఫిట్‌నెస్‌కు లోబడి వన్డే, మల్టీడే మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటుంది.

టి20 జట్టు: రాధా యాదవ్ (సి), మిన్ను మణి (విసి), షఫాలి వర్మ, డి. వృందా, సజన సజీవన్, ఉమా చెత్రీ (డబ్ల్యుకె), రాఘవి బిస్త్, శ్రేయాంక పాటిల్, ప్రేమ రావత్, నందిని కశ్యప్ (డబ్ల్యుకె), తనూజా కన్వార్, జోషిత విజె, సహూామ షకీల్, షబ్నా విజె ఉండగా, వన్డే మరియు బహుళ ఫార్మాట్ జట్టులో రాధా యాదవ్ (సి), మిన్ను మణి (విసి), షఫాలీ వర్మ, తేజల్ హసబ్నిస్, రఘ్వీ బిస్త్, తనుశ్రీ సర్కార్, ఉమా చెత్రీ (జూరీ), ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, నందిని కశ్యప్ (డబ్ల్యూకె, షబ్, షబ్‌గుజ్‌కే, సాబ్ గుజ్జార్ ఠాకోర్, టిటాస్ సాధు).

## మహిళల ప్రపంచ కప్ మూడవ రౌండ్‌కు
# దివ్య, హంపి, హారిక, వైశాలి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ చెస్ కప్-2025 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన నలుగురు క్రీడాకారిణిలు మూడవ రౌండ్‌కు చేరుకున్నారు. అగ్రస్థానంలో ఉన్న గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తమ మినీ మ్యాచ్‌లోని రెండవ గేమ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అఫ్రుజా ఖమ్‌దమోవాతో డ్రా చేసుకుని 1.5-0.5 తేడాతో విజయం సాధించింది. తెల్ల పావులతో ఆడుతున్న హంపి నియంత్రణలో ప్రత్యర్థల వ్యూహాలను చిత్తు చేసి టైబ్రేక్ అవసరం లేకుండానే దూసుకెళ్లింది.

ఈ ఈవెంట్‌లో రెండుసార్లు కాంస్య పతక విజేత అయిన ద్రోణవల్లి హారిక, తన స్వదేశీయురాలు పివి నందిదాను ఓడించి చివరి 32లోకి ప్రవేశించింది. రెండవ గేమ్‌లో హారిక ఎలాంటి దాడి అవకాశాలను తటస్థీకరించి 2-0 తేడాతో విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌లలో, ఆర్ వైశాలి కెనడాకు చెందిన మైలీజాడే ఔలెట్‌ను ఓడించగా, దివ్య దేశ్‌ముఖ్ జార్జియాకు చెందిన కేసరియా మ్గెలాడ్జేను ఓడించి, ఇద్దరూ తమ తమ మినీమ్యాచ్‌లను వరుస గేమ్‌లలో గెలిచారు.

తొలి రౌండ్‌లో నిరాశపరిచిన కె. ప్రియాంక, పోలాండ్‌కు చెందిన క్లాడియా కులోన్‌తో జరిగిన రెండు గేమ్‌లను డ్రా చేసుకుని టైబ్రేక్‌ను సాధించింది. మొదటి గేమ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ అన్నా ఉషెనినాపై అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, వంటికా అగర్వాల్ రెండవ గేమ్‌లో ఓడిపోయింది. అలాగూ పద్మిని రౌట్ అలెగ్జాండ్రా కోస్టెనిక్‌ను 1-1తో డ్రాగా ముగించడంతో మ్యాచ్ కూడా టైబ్రేకర్‌కు దారితీసింది.

## యూరప్ టూర్‌లో..
# భారత్ హాకీ జట్టు రెండో విజయం
### 6-0 తేడాతో ఐర్లాండ్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూరప్ టూర్‌లో భాగంగా జరుగుతున్న రెండో మ్యాచ్‌లో ఇండియా పురుషుల హాకీ జట్టు తన అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించింది. ఐర్లాండ్‌పై 6-0 తేడాతో రెండో ఘన విజయం సాధించింది. ఇండియా తరపున ఉత్తమ్ సింగ్ మరోసారి గోల్స్ నమోదు చేయగా, కెప్టెన్ సంజయ్ ఆ తర్వాత వరుస గోల్స్ చేశాడు. మిడ్‌ఫీల్డర్ మహ్మద్ రహీల్ మోసేన్ వరుసగా అద్భుతమైన గోల్స్ సాధించగా, అమన్‌దీప్ లక్రా, వరుణ్ కుమార్ ఒక్కొక్క గోల్ చేయడంతో ఇండియా తన రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. హాకీ క్లబ్ ఆరంజేరూడ్‌లో ఐర్లాండ్‌పై 6-1 తేడాతో ఆధిపత్య విజయంతో భారత్ తమ యూరప్ పర్యటనను ప్రారంభించింది. ఉత్తమ్ సింగ్ పురుషుల కోసం గోల్ చేయడం ప్రారంభించాడు. తరువాత అమన్‌దీప్ లక్రా తమ ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. దీని తర్వాత ఆదిత్య లాలేజ్ వరుసగా గోల్స్ చేయడంతో అద్భుతమైన బ్రేస్ సాధించాడు. ఫార్వర్డ్ ఆటగాళ్లు సెల్వం కార్తీ మరియు బాబీ సింగ్ ధామి కూడా ఒక్కొక్క గోల్ చేసి స్కోరు షీట్‌లో చోటు సంపాదించారు. భారత్ తమ డిఫెండింగ్‌లో పటిష్టంగా ఉండటంతో ఐర్లాండ్ ఒక ఓదార్పు గోల్ మాత్రమే చేయగలిగింది. భారత్ తదుపరి రెండు వారాల పాటు ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బెల్జియం మరియు ఆతిథ్య నెదర్లాండ్స్‌తో ఆడుతుంది.

## ఆర్చరీ ప్రపంచ కప్..
# భారత్ రికర్వ్ జట్ల నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్- 2025 టోర్నమెంట్‌లో భారత రికర్వ్ జట్లు ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయాయి. మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ 4వ దశలో భారత జట్టు ప్రచారం నిరాశాజ నకంగా ప్రారంభమైంది, పురుషుల మరియు మహిళల రికర్వ్ జట్లురెండూ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో నిష్క్రమించాయి. కొత్త కోచ్ రాహుల్ బెనర్జీ మార్గదర్శకత్వంలో దీపికాకుమారి, అంకితా భకత్ మరియు 15 ఏళ్ల అరంగేట్రం గాథా ఖడకేలతో కూడిన మహిళల రికర్వ్ జట్టు ఫ్రాన్స్‌పై తొలి విజయం సాధించింది. ఘనమైన అర్హత స్కోర్ల తర్వాత నాల్గవ సీడ్ అయిన ఈ త్రయం మొదటి సెట్‌ను 58-54తో కైవసం చేసుకుంది. తదుపరి రెండవ సెట్‌ను టైగా ముగించిన తర్వాత 3-1 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, ఎనిమిది పాయింట్ల తప్పుడు దాడితో భారత్ మూడో సెట్‌ను 54-56తో కోల్పోవడంతో ఆట వేగం మారిపోయింది. మ్యాచ్ స్థాయి 3-3తో ఉండటం, ఒత్తిడి పెరగడంతో, భారత మహిళలు కోలుకోలేకపోయారు. చివరి సెట్‌లో ఖరీదైన ఆరు పాయింట్ల స్కోరుతో వారి మొత్తం స్కోరు 53కి చేరుకుంది, దీనితో ఫ్రాన్స్ సెట్‌ను 54-53తో అధిగమించి అద్భుతమైన విజయాన్ని సాధించింది. కాగా బ్రెజిల్ చేతిలో ఓడిపోయిన పురుషుల జట్టు పురుషుల రికర్వ్ జట్టు ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సింగ్, నీరజ్ చౌహాన్ తమ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో బ్రెజిల్‌ను ఓడించలేకపోయారు. తొమ్మిదో సీడ్ అయినప్పటికీ, భారతదేశం ప్రారంభంలోనే వెనుకబడి, మొదటి రెండు సెట్‌లను 55-56 మరియు 54-57 తేడాతో కోల్పోయింది.

మూడవ సెట్‌లో 57-56 తేడాతో గెలిచిన కొద్దిపాటి పునరుజ్జీవనం సరిపోలేదు. నాల్గవ మరియు చివరి సెట్‌లో బ్రెజిల్ స్థిరంగాఉండి, 56-54, 6-2 తేడాతో విజయం సాధించి, భారత్‌ను పోటీనుండి తప్పించింది. అంతకు ముందు క్వాలిఫికేషన్ రౌండ్లలో పేలవమైన ప్రదర్శన కారణంగా ఈ తొలినిష్క్రమణలు జరిగాయి. పురుషులలో, ధీరజ్ బొమ్మదేవర భారతదేశం తరపున 13వ స్థానంలో అత్యధికంగా ర్యాంక్ సాధించగా, అరంగేట్రం చేసిన రాహుల్ సింగ్ మరియు చౌహాన్ 34వ మరియు 35వ స్థానాల్లో నిలిచారు, దీనితో భారతదేశానికి తొమ్మిదో సీడ్ జట్టు ర్యాంకింగ్ లభించింది. మహిళలవిభాగంలో, అంకితా భకత్, దీపికా కుమారి మరియు గతా ఖడకే వరుసగా 15, 18 మరియు 25వ స్థానాల్లో నిలిచారు.

# ఎన్‌ఆర్‌ఐ బిలియనీర్లలో 'జెడ్ స్కేలర్' టాప్

**వాషింగ్టన్, జులై 11:** విదేశాల్లో పుట్టి అమెరికాలో పర కుబేరులుగా ఎదిగిన వాళ్లలో భారతీయులే అగ్రస్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ 2025 ర్యాంకింగ్స్‌లో 12మంది భారత సంతతి బిలియనీర్లు చోటు దక్కించుకోవడంతో అత్యధిక మంది విదేశీ అమెరికన్ కుబేరులకు జన్మస్థానంగా భారత్ నిలిచింది. 2022లో కేవలం ఏడుగురు భారత సంతతి బిలియనీర్లు ఉండగా ఇప్పుడు గణనీయంగా పెరిగారు. అమెరికాలో విదేశీ సంతతి సంపన్నుల తాజా జాబితాలో భారత్ ఇజ్రాయెల్, తైవాన్‌లను అధిగమించింది. ఈ రెండు దేశాలకు చెందినవారు చెరో 11 మంది ఈ జాబితాలో ఉన్నారు. స్వయం కృషితో ఎదిగిన ఈ భారత సంతతి కుబేరులు, విదేశాలలో జన్మించిన యుఎస్ బిలియనీర్ల మొత్తం 1.3 లక్షల కోట్ల డాలర్ల సంపదలో గణనీయ వాటాను అందిస్తున్నారు. ఆల్ఫాబెట్ అధినేత సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల వంటి కొత్తవారు ఇటీవల ఈ జాబితాలో చేరినప్పటికీ అంతగా గుర్తింపులేని దిగ్గజాలతో పోలిస్తే వారు ఆశ్చర్యకరంగా తక్కువ ర్యాంకులో ఉన్నారు. సైబర్ సెక్యూరిటీ దిగ్గజం జెడ్ స్కేలర్ వ్యవస్థాపకుడు జె చౌదరి 17.9 బిలియన్ డాలర్ల సంపదతో భారత సంతతి అమెరికన్ బిలియనీర్లలో అగ్రస్థానంలో ఉన్నారు. విద్యుత్తు, నీరు లేని మారుమూల హిమాలయ గ్రామం పనోహ్‌లో జన్మించిన చౌదరి గ్రాడ్యుయేట్ చదువుల కోసం 1980లో తొలిసారి అమెరికా వెళ్లారు.



**భారత సంతతి అపర కుబేరులు వీళ్లే..**

జె చౌదరి 17.9 బిలియన్ డాలర్లు- సైబర్ సెక్యూరిటీ (జెడ్ స్కేలర్), వినోద్ ఖోస్లా 9.2 బిలియన్ డాలర్లు- సన్ మైక్రో సిస్టమ్స్, వెంచర్ కేపిటల్, రాకేష్ గంగ్వాల్ 6.6 బిలియన్ డాలర్లు -ఎయిర్‌లైన్స్ (ఇండిగో సహ వ్యవస్థాపకుడు), రోమేష్ టి.వాధ్వానీ 5.0బిలియన్ డాలర్లు- సాఫ్ట్‌వేర్- సింఫనీ టెక్నాలజీ గ్రూప్, రాజీవ్ జైన్ 4.8 బిలియన్ డాలర్లు -ఫైనాన్స్ (జీక్యూజీ పార్టనర్స్ ఛైర్మన్), కవితార్క్ రామ్ శ్రీరామ్ 3.0 బిలియన్ డాలర్లు-గూగుల్, వెంచర్ కేపిటల్, రాజ్ సర్దానా 2.0 బిలియన్ డాలర్లు- టెక్నాలజీ సేవలు (ఐటి సంస్థ టిసిజిఐ), డేవిడ్ పాల్ 1.5 బిలియన్ డాలర్లు - వైద్య పరికరాలు, నికేష్ అరోరా 1.4బిలియన్ డాలర్లు- సైబర్ సెక్యూరిటీ (పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సిఇఒ).

## టాప్ 10లోకి రాని 'ఇంటెల్': సిఇఒ లిప్-బు టాన్

**వాషింగ్టన్, జులై 11:** టెక్‌దిగ్గజం ఇంటెల్ కృత్రిమ మేధ రేసులో చాలా వెనుకబడిందని ఆ సంస్థ కొత్త సిఇఒ లిప్-బు టాన్ అంగీకరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగులు విడియోలైవ్ టెలి కాస్ట్‌లో ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. ఈ పరిస్థితి నుంచి పుంజుకోవడానికి తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఆయన గత సిఇఒ పాట్ గెల్సింగర్ నుంచి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉద్యోగులతో మాట్లాడారు. '30యేళ్ల క్రితం మనమే నిజమైన లీడర్లం. కానీ ఇప్పుడు ప్రపంచం మొత్తం మారిపోయింది. సెమీ కండక్టర్ కంపెనీల్లో మనం కనీసం టాప్-10లో కూడా లేం' అని స్పష్టం చేశారు. సంప్రదాయ మార్కెట్ నుంచి కీలకమైన కృత్రిమ మేధ రంగంలోకి మళ్లేందుకు కంపెనీ అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని అభిప్రాయపడ్డారు. ఈ రంగంలోని ఎన్విడియా ఎఐ చిప్ డెవలప్‌మెంట్‌లో చాలా బలంగా ఉందని, దానిని నేరుగా సవాలు చేసే స్థితిలో ఇంటెల్ పరిస్థితి లేదన్నారు. ఇక ఇంటెల్ త్వరలో విడుదల చేయనున్న 18ఎ మోడల్ తమ అంతర్గత వినియోగదారుల అవసరాలను బలంగా తీరుస్తుందన్నారు. సంస్థలో సమూల మార్పు తీసుకురావడం ఓ మారథాన్ అని పేర్కొన్నారు. కంపెనీ ఎఎండి, ఎన్విడియాలా మరింత దూకుడుగా ఉండాలని చెప్పారు. కష్టమర్లతో ఉద్యోగులు వినయంగా ఉండి, వారి అవసరాలకు తగినట్లు స్పందించాలన్నారు. వాస్తవానికి ఇంటెల్ ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో ఉంది. సంస్థ ఒరెగాన్ క్యాంపస్ నుంచే 529 మంది ఉద్యోగులను తొలగించింది. ప్రపంచవ్యాప్తంగా మరిన్ని కోతలు ఉంటాయని సంకేతాలు ఇచ్చింది. మార్కెట్ విలువ కూడా బాగా తగ్గి 100 బిలియన్ డాలర్లకు చేరింది. దాదాపు 18 నెలల క్రితం ఇది రెట్టింపుగా ఉంది. మరోవైపె ఎన్విడియా మార్కెట్ విలువ ఇప్పుడు నాలుగు లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ప్రపంచంలో ఈమార్క్‌కు చేరిన తొలి కంపెనీలుగా నిలిచింది. ఇక తాము టాప్-10లో కూడా లేమని ఇంటెల్‌సిఇఒ లిప్-బు టాన్ చేసిన కామెంట్‌పై కంపెనీ ప్రతినిధి వివరణ ఇచ్చారు. అది కేవలం మార్కెట్ విలువలో మాత్రమే అని, టెక్నాలజీ సామర్థ్యాల్లో కాదని స్పష్టం చేశారు.



## యుపిఐ చెల్లింపుల్లో మనమే ఫాస్ట్

**న్యూఢిల్లీ, జులై 11:** యుపిఐ దన్నుతో, మిగతా ప్రపంచ దేశాలన్నింటిలోకెల్లా భారత్ చెల్లింపుల విధానం అత్యంత వేగవంతంగా ఉంటోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తెలిపింది. 2016లో ప్రవేశపెట్టిన యుపిఐ విధానం చాలా వేగంగా వినియోగంలోకి వచ్చిందని పేర్కొంది. అదే సమయంలో నగదుకు ప్రత్యామ్నాయాలైన డెబిట్, క్రెడిట్ కార్డుల్లాంటి ఇతరత్రా సాధనాల వినియోగం గణనీయంగా తగ్గిందని వివరించింది. ప్రస్తుతం యుపిఐ ప్రతి నెలా 1,800 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ చేస్తోందని ఐఎంఎఫ్ పేర్కొంది. వివిధ పేమెంట్ ప్రొవైడర్స్ సేవలు ఉపయోగించుకునే యూజర్ల మధ్య నిరాటంకంగా చెల్లింపు లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు క్లోజ్డ్ లూప్ సిస్టమ్‌లతో పోలిస్తే యుపిఐ లాంటి ఇంటర్ ఆపరబుల్ పేమెంట్ సిస్టమ్‌లు సమర్థవంతంగా ఉంటాయని తెలిపింది. అయితే ఇది మరింత వినియోగంలోకి వచ్చే కొద్దీ ప్రైవేట్ రంగ సంస్థల గుత్తాధిపత్యానికి కూడా దారి తీయొచ్చని, అలాంటిది జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.



# వాణిజ్యం

## ఐటి షేర్ల ఒత్తిడితోనే సెన్సెక్స్ డౌన్

**ముంబై, జులై 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. ఓ వైపు టారిఫ్‌ల విషయంలో నెలకొన్న అనిశ్చితి, మరోవైపు ఐటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో పాటు టిసిఎస్ ఫలితాలు కూడా ఇన్వెస్టర్లను మెప్పించకపోవడంతో ఐటి షేర్లు డీలాపడ్డాయి. ఆటోమొబైల్ షేర్లూ సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700 పాయింట్లు మేర నష్టపోగా, నిఫ్టీ 25,200 దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 689.81 పాయింట్లు నష్టపోయి 82,500.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 205.40 పాయింట్లు క్షీణించి 25,149.85 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.80గా ఉంది. టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, టైటాన్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎటర్నల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధర 68.78 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,3522.10 డాలర్ల వద్ద నిలిచింది. త్రైమాసిక ఫలితాల్లో అంచనాలను అందుకోవడంలో టిసిఎస్ విఫలమైంది. గతేడాదితో పోలిస్తే 6శాతం వృద్ధితో రూ.12,760 కోట్ల లాభాన్ని నమోదు చేసినప్పటికీ, స్థిర కరెన్సీ వద్ద 3శాతం మేర క్షీణత నమోదైంది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో క్లయింట్లు ఐటిపై ఖర్చు తగ్గిస్తుండడంతో బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ యేడాదికి ఐటి కంపెనీల ఆదాయ అంచనాలు తగ్గిస్తున్నాయి. దీంతో ప్రధాన ఐటి కంపెనీల షేర్లు 1-3 శాతం మేర క్షీణించగా, నిఫ్టీ ఐటి ఇండెక్స్ దాదాపు 2శాతం మేర నష్టపోయింది.అమెరికా అధ్యక్షుడుట్రంప్ తాజాగా కెనడాపై 35శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానవ్యాపార భాగస్వాములపై 15-20శాతం టారిఫ్ విధిస్తారని సంకేతాలు ఇచ్చారు.



## 'లూజ్ ఫాస్టాగ్'లపై కేంద్రం కఠిన కార్యాచరణ

**న్యూఢిల్లీ, జులై 11:** టోల్‌గేట్ల వద్ద సులభతర ప్రయాణం కోసం కొత్త టోల్‌పాస్ విధానాలను తీసుకొస్తోన్న కేంద్రం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'లూజ్ ఫాస్టాగ్'ల విషయంలో కఠిన చర్యలకు ఉపక్రమించింది. అలాంటి ఫాస్టాగ్ యూజర్లను ఇకపై బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చనుంది. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్‌లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాలి. అప్పుడు టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే లూజ్ ఫాస్టాగ్‌గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఎఐ తెలిపింది. అంతేకాకుండా కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది. అందుకే వీటి కట్టడికి చర్యలు చేపట్టినట్లు జాతీయ రహదారుల సంస్థ తెలిపింది. లూజ్ ఫాస్టాగ్‌లను గుర్తించినప్పుడు సంబంధిత టోల్ కలెక్టింగ్ ఏజెన్సీలు వెంటనే దాన్ని రిపోర్ట్ చేయాలని ఎన్‌హెచ్‌ఎఐ ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఇ-మెయిల్-ఐడిని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. ఆ రిపోర్ట్‌లను పరిశీలించిన తర్వాత సదరు ఫాస్టాగ్ యూజర్లను బ్లాక్‌లిస్ట్ జాబితాలో చేరుస్తామని స్పష్టం చేసింది. ఇటీవల జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌లపై వార్షిక ఫాస్టాగ్ టోల్‌పాస్ విధానాన్ని కేంద్రం ప్రకటించిన విషయం విదితమే.




## టెస్లా తొలి షోరూమ్‌కి తేదీ ఖరారు

**వాషింగ్టన్, జులై 11:** చాలా కాలంగా భారతమార్కెట్లో ఎంట్రీకి చూస్తున్న గ్లోబల్ విద్యుత్ వాహనాల దిగ్గజం టెస్లా ఎట్టకేలకు మొదటి షోరూమ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ యేడాది 15వ తేదీన టెస్లా తమ తొలి 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో ప్రారంభిస్తుందని, ఇది భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు కీలక అడుగు అని పేర్కొంది. ఈ స్టోర్ కోసం టెస్లా కంపెనీ 4వేల చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకున్న విషయం విదితమే. గత కొన్ని వారాలుగా యూరప్, చైనా మార్కెట్లలో టెస్లా కార్లకు గిరాకీ తగ్గింది. దీన్ని భర్తీ చేసేందుకు గానూ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా ఉన్న మన దేశం మార్కెట్లోకి అడుగు పెట్టడం ముఖ్యమని టెస్లా భావించింది. ఈ నేపథ్యంలోనే ఎలాన్ మస్క్ కంపెనీ భారత్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. అందుకనుగుణంగా గడచిన నెలా, రెండు నెలల వ్యవధిలోనే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించే ప్రక్రియను వేగవంతంచేసింది. ముంబైలో తొలి షోరూమ్ ఏర్పాటు అయ్యాక రోజుల వ్యవధిలోనే దేశరాజధాని ఢిల్లీ లోనూ స్టోర్ ఏర్పాటుకు టెస్లా ప్రయత్నిస్తున్నట్లు బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ఇప్పటికే టెస్లా కంపెనీ చైనా, అమెరికా, నెదర్లాండ్స్ నుంచి ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం అవసరమైన సూపర్ ఛార్జర్స్ పరికరాలు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది. ముంబై షోరూమ్‌తో కలుపుకుని టెస్లా మొత్తం నాలుగు చోట్ల కమర్షియల్ స్థలాలను లీజుకు తీసుకుంది. పుణెలో ఇంజినీరింగ్ హబ్‌తో పాటు బెంగళూరులో రిజిస్టర్డ్ ఆఫీస్,ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ సమీపంలో తాత్కాలిక ఆఫీస్ ఉన్నాయి. కంపెనీకిచెందిన మోడల్ వైరేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యువి కార్లు ఇప్పటికే భారత్‌కు చేరుకున్నాయని తెలుస్తోంది. మోడల్ వై ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడవుతున్న విద్యుత్ కారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.